TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

– ఎడిటర్ డెస్క్ – 94906 17666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 161 | శనివారం, మే 16, 2026 , | పేజీలు - 08 | వెల : 4/-

## ఇందిరమ్మ ఇళ్లపై బిగ్ అప్‌డేట్

### మంత్రి పొంగులేటి ప్రకటన

**హైదరాబాద్, మే 15 :** జూన్ 2వ తేదీన ఆదిలాబాద్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ) వ్యాఖ్యానించారు. తొలి విడతలో మూడు లక్షలకు పైగా ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పుకొచ్చారు. 2.90 లక్షల ఇళ్ల గ్రౌండింగ్ పూర్తి అయిందని.. ఇప్పటికే 50 వేల గృహప్రవేశాలు పూర్తి చేశామని వివరించారు. వరంగల్, ఖమ్మం జిల్లా హౌసింగ్, రెవెన్యూ అంశాలపై (శుక్రవారం) సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. మరో 2 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశామని ప్రస్తావించారు. ఐటీడీఏ ప్రాంతాలకు అదనపు ఇళ్లు కేటాయిస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ ఇళ్లు..అర్హులందరికీ ఇళ్లు వచ్చే వరకు 3, 4 విడతలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పాత ఇందిరమ్మ లబ్ధిదారులకు కూడా కొత్త ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. 600 చదరపు అడుగుల ఇళ్ల బిల్లులు క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఫారెస్ట్, సింగరేణి



అడ్డంకులు సృష్టించవద్దని చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక వసతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉచిత ఇసుక సమీప ప్రాంతాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఖమ్మం, వరంగల్‌లో భూ వివాదాలపై జాయింట్ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. రోవర్స్ సర్వేతో భూ సరిహద్దు వివాదాలు పరిష్కారమవుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## హైదరాబాద్ జైపూర్ రైలులో అగ్నిప్రమాదం.



**హైదరాబాద్:** హైదరాబాద్– జైపూర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలులో అగ్నిప్రమాదం జరిగింది. నాంపల్లి రైల్వేస్టేషన్ వద్ద నాలుగో నంబర్ ప్లాట్‌ఫామ్‌పై రైలు ఆగి ఉంది. అయితే, ప్రమాదవశాత్తూ ఏసీ కోచ్ దీ1, దీ2 బోగీల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం మంటల ను అదుపులోకి తెచ్చారు. బోగీల్లో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా, అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

## కోర్టును ఆశ్రయించిన బండి సంజయ్

**హైదరాబాద్, మే 15 :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ () సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. తనపై మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్‌లో పరువు నష్టం కలిగించేలా వార్తలు ప్రసారం చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కుమారుడు భగీరథ్ పోక్సో కేసుతో పాటు తనపైన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో తన పేరు, ఫొటోలు, వీడియోలు వాడొద్దంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పేరుతో ఇప్పటివరకు సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానళ్లలో ఉన్న వీడియోలను తొలగించాలని కోర్టును బండి సంజయ్ కోరారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రచారం జరుగుతోందని



న్యాయస్థానానికి బండి సంజయ్ వివరించారు. ఈ క్రమంలో సోషల్ మీడియా, యూట్యూబ్, మీడియాలో బండి సంజయ్‌పై వచ్చిన కథనాలను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాల వరకు ఎలాంటి కథనాలు ప్రసారం చేయొద్దని న్యాయస్థానం స్పష్టం చేసింది. కోర్టు ఆదేశించింది.

## తెలంగాణ రైజింగ్‌తో

### త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

**సంగారెడ్డి, మే 15 :** తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. (శుక్రవారం) కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్--కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగర్‌పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.



## కాంగ్రెస్‌ను కేంద్రంలో అధికారంలోకి తేవడమే లక్ష్యం

**హైదరాబాద్, మే 15 :** గాంధీ కుటుంబానికి దేశంపై విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ దగ్గర తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. (శుక్రవారం) హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు. జనం స్విగ్గీ పాలిటిక్స్ కోరుకుంటున్నారు..పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని.. కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్టం చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గీ పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని కూడా ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీ పేరును ఒప్పిస్తామని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా..ఇండియా కూటమి తరపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు ప్రజలు అధికారం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఇక్కడి ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు

### కేంద్రంపై టీపీసీసీ చీఫ్ తీవ్ర ఆగ్రహం



**హైదరాబాద్:** పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరలు పెంచి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మరో భారం మోపిందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ రేట్లను మళ్లీ పెంచిన మోదీ ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు ఆగ్రహించారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు, గ్యాస్, విద్యుత్ ఛార్జీలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రజలపై మరింత భారంగా మారిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నాయని, దేశంలో మాత్రం పెట్రోల్ రేట్లను పెంచి కేంద్రం దోచుకుంటోందని మహేశ్ గౌడ్ ఆరోపించారు. మోదీ ప్రభుత్వ చర్యలతో రవాణా ఖర్చులు పెరిగి అన్ని వస్తువుల ధరలపై ప్రభావం పడుతుందన్నారు. చివరకు సామాన్యుడు తీవ్రంగా నష్టపోతాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధానాలకే పరిమితమైందని ఆయన విమర్శించారు. ప్రజా సంక్షేమం కంటే పన్నుల వసూళ్లపైనే మోదీ ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.

## కేసీఆర్ ఒక మరమనిషి

### ప్రజలకే కాదు బిడ్డకు కూడా దూరమయ్యారు



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో మరో పెను సంచలనం చోటుచేసుకుంది. తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఒకప్పుడు ఉద్యమ సారథిగా వేనోళ్ల పొగిడిన నోటితోనే, ఇప్పుడు ఆయన ఒక "మరమనిషి"లా మారారని విమర్శించడం చర్చనీయాంశమైంది. హైదరాబాద్‌లో జరిగిన ఒక మీడియా కాన్క్లేవ్‌లో పాల్గొన్న కవిత, తన తండ్రి కేసీఆర్ పరిపాలనా శైలిపై తన మనసులో ఉన్న ఆవేదనను బయటపెట్టారు. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ అత్యంత ప్రతిభావంతుడని కొనియాడిన ఆమె, ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తర్వాత ఆయనలో వచ్చిన మార్పులే పార్టీకి, ప్రజలకు దూరం చేశాయని అభిప్రాయపడ్డారు. ఉద్యమ నాయకుడి నుండి యంత్రంలాంటి ముఖ్యమంత్రి వరకు..కవిత తన ప్రసంగంలో కేసీఆర్ వ్యక్తిత్వాన్ని రెండు కోణాల్లో విశ్లేషించారు.. తెలంగాణ సాధన కోసం పోరాడిన సమయంలో కేసీఆర్ ప్రజల నాడి తెలిసిన వ్యక్తిగా ఉండేవారని, ఆ పాత్రలో ఆయన అద్భుతమని చెప్పారు. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన కేవలం ఒక 'మరమనిషి' లాగా పనిచేశారని విమర్శించారు. పరిపాలనలో యంత్రంలా మారిపోవడం వల్ల ప్రజల భావోద్వేగాలను, వారి కష్టాలను అర్థం చేసుకోవడంలో ఆయన విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. "కన్నబిడ్డగా నా సమస్యలే చెప్పుకోలేకపోయాను"ఈ భేటీలో కవిత చేసిన అత్యంత ఆసక్తికరమైన వ్యాఖ్యలు కుటుంబ సంబంధాలకు సంబంధించినవి. బీఆర్ఎస్ పార్టీ అధినేతగా ఆయన ఎంత కఠినంగా ఉండేవారంటే, కన్నబిడ్డగా నాకు ఎదురయ్యే ఇబ్బందులను కూడా ఆయనకు స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం ఉండేది కాదు. సొంత బిడ్డకే అందుబాటులో లేని వ్యక్తి, ఇక సామాన్య ప్రజల మొరను ఎలా వింటారు? అని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేసీఆర్ ప్రజలకు ఇంకా సొంత కుటుంబ సభ్యులకు మధ్య ఒక పెద్ద గోడను నిర్మించుకున్నారని, అది చివరకు రాజకీయంగా భారీ నష్టాన్ని చేకూర్చిందని ఆమె పేర్కొన్నారు. మే ఆయన పెద్ద తప్పని ఆమె విశ్లేషించారు.

## మంగళగిరిలో హైబ్రిడ్ విధానంలో నిర్వహణ



**అమరావతి, మే 15 :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడుపై () హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా నెల్లూరులో మూడు రోజుల పాటు నిర్వహించాలని భావించిన మహానాడును ఇప్పుడు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది.రెండు రోజుల పాటు మహానాడు..ఈ మేరకు మే 27, 28 తేదీల్లో రెండు రోజుల పాటు మహానాడు కార్యక్రమం నిర్వహించేందుకు నిర్ణయించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో నేతలు ప్రత్యక్షంగా పాల్గొనగా, జిల్లాలు, నియోజకవర్గాలు, క్లస్టర్ల స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వర్చువల్ విధానంలో హాజరుకానున్నారు. మంగళగిరిలో జరిగే మహానాడుకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధులు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రత్యక్షంగా హాజరవుతారు. అలాగే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఎంపీలు, ముఖ్య నాయకులు తమ తమ నియోజకవర్గాల నుంచి ఆన్‌లైన్ ద్వారా కార్యక్రమంలో పాల్గొంటారు.ప్రత్యేక ఏర్పాట్లు. .పార్టీకి చెందిన 1848 క్లస్టర్ల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు కూడా ఆయా క్లస్టర్ల నుంచే వర్చువల్‌గా మహానాడులో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఒకేసారి మహానాడును వీక్షించేలా సాంకేతిక సదుపాయాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సంప్రదాయ మహానాడు తరహాలోనే నిర్వహించనున్నట్లు టీడీపీ నేతలు వెల్లడించారు. తీర్మానాల ఆమోదం, నాయకుల ప్రసంగాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు అన్నీ హైబ్రిడ్ మోడల్‌లో కొనసాగనున్నాయి.

## జవహర్‌నగర్ నేపాలీ గ్యాంగ్ దొరికింది - ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు




**సికింద్రాబాద్** జవహర్‌నగర్‌లో కలకలం రేపిన నేపాలీ ముఠా దోపిడీ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసుకు సంబంధించిన నేపాలీ ముఠాను నేడు పోలీసులు అరెస్టు చేశారు. మీనా, రమేశ్ దంపతులను నేపాల్ సరిహద్దుల్లో పట్టుకున్నారు. నేపాలీ ముఠా జవహర్‌నగర్‌లోని గోల్ఫ్ ఎంక్లేవ్‌లో ఈనెల 11న చోరీ చేసింది. దీనిలో భాగంగా 70 తులాల బంగారం, 20 కిలోల వెండి, విదేశీ డాలర్లు దోచుకుంది.కేసులోని ముఠా సభ్యులు వృద్ధ దంపతులు విశ్రాంత ప్రొఫెసర్ మురళీధర్ ఆయన భార్య వైద్యురాలైన విజయలక్ష్మిని తాళ్లతో కట్టేసి మత్తు మందు ఇచ్చి పరారయ్యారు. ముఠాలో ప్రధాన నిందితులు మీనా, ఆమె భర్త రమేశ్‌ను నేపాల్ సరిహద్దులో పోలీసులు పట్టుకున్నట్టు సమాచారం. ఈ కేసులో మరో నలుగురు పరారీలో ఉన్నారు. చోరీ జరిగిన రోజు యజమాని ద్విచక్ర వాహనంతో పాటు ఆటోలో నిందితులు పరారయ్యారు. ద్విచక్ర వాహనాన్ని నిందితులు యాప్రాల్ పెట్రోల్ బంక్ వద్ద వదిలి వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. పనిమనిషిని, వృద్ధ దంపతుల వద్ద నేపాలీ జంటను పనిమనుషులుగా చేర్పించిన భీమ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరినీ పీటీ వారెంట్?పై పోలీసులు హైదరాబాద్ తీసుకువస్తున్నట్టు సమాచారం.అసలేం జరిగిందంటే : మేడ్చల్ జిల్లా జవహర్?నగర్?లోని కౌకూరు గోల్ఫ్? ఎన్?క్లేవ్?లో విశ్రామత ప్రొఫెసర్? మురళీధర మోహన్, అతని భార్య డాక్టర్? విజయలక్ష్మీ నివాసం ఉంటున్నారు. ఇటీవల వారి వద్ద ఓ నేపాలీ జంట పనిలో చేరారు. ఇంటిలో పని చేసిన రోజుల్లో ఎంతో నమ్మకంగా ఉన్నట్లు నటించారు. యజమానులతో సన్నిహతంగా మెలిగారు. కొద్ది రోజుల క్రితం మరో మహిళ వారి బంధువుగా పరిచయం చేసుకుని ఆ ఇంట్లోకి ప్రవేశించింది. తర్వాత సోమవారం రాత్రి నేపాలీ మహిళ పుట్టిన రోజు వేడుకలు ఇంట్లోనే నిర్వహించుకుంటామని యజమానులను అడగగా వారు అంగీకరించారు. దీనినే ఆసరాగా చేసుకుని మరో ముగ్గురు వారి బంధువులం అంటూ ఇంటికి వచ్చారు.

తాడుతో చేతులను కట్టేసి : తర్వాత పుట్టినరోజు వేడుక సందర్భంగా యజమాని కేకు ఆర్డర్? చేశారు. ప్రొఫెసర్? దంపతులు భోజనం చేసే సమయంలో నేపాలీ ముఠా పుట్టినరోజు సంబరాలు చేస్తున్నట్లు నటించారు. కాసేపటికి వారు వెనుక నుంచి వచ్చి దంపతులను బెదిరించారు. వారి చేతులు, కాళ్లను తాళ్లతో కట్టేశారు. వారికి సహకరించకుంటే చంపేస్తామని బెదిరించారు. దీంతో భయాందోళనకు గురైన దంపతులు 'మీకు ఏమి కావాలో తీసుకోండి' అని చెప్పారు. దీంతో దుండగలు ఇంట్లోని సుమారు 70 తులాల బంగారం, 20 కేజీల వెండి, ఇంట్లోని నగదు, 3 వేల అమెరికన్? డాలర్లు, రెండు సెల్?ఫోన్లు, ఒక వాహనంతో అక్కడి నుంచి పరారయ్యారు.

భయంతో కేకలు వేయడంతో : అయితే ప్రొఫెసర్ దంపతులకు మ్తతు మందు ఇచ్చి వారిని గదిలోకి తీసుకెళ్లి ఇద్దరినీ కట్టిపడేశారు. ఆపై నిందితులు ఆటోలో పరారయ్యారు. ఈ మత్తు మందు కారణంగా వారికి మంగళవారం మధ్యాహ్నం వరకు మెలకువ రాలేదు. తర్వాత దుండగులు ఇంట్లోని అన్ని గేట్లకు తాళాలు వేసి పారిపోయినట్లు తెలిసింది. దిక్కుతోచని స్థితిలో ఆ దంపతులు కేకలు వేశారు. దీంతో అటుగా వెళుతున్న కాలనీ వాసులు వారిని గమనించారు. ఇంటి తలుపులు తీశారు. తర్వాత వారు ఈ సమాచారాన్ని మల్కాజిగిరి పోలీసులకు వెల్లడించారు. దీంతో మల్కాజిగిరి పోలీసు కమిషనర్? సుమతి ఘటనాస్థలాన్ని సందర్శించారు. ఈ దోపిడీలో ఏడుగురు పాల్గొన్నట్లు తెలిసింది. ఈ నేపాలీ ముఠాను పట్టుకునేందుకు పోలీసులు 6 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మల్కాజిగిరి డీసీపీ సీహెచ్? శ్రీధర్? వెల్లడించారు. నేడు ముఠాలోని ఇద్దరిని నేపాల్? సరిహద్దుల్లో అరెస్టు చేశారు. వారినుంచి మరింత సమాచారాన్ని సేకరిస్తున్నారు.

## మెదక్ జిల్లాలో భారీ చోరీ - తాళాలు పగులగొట్టి 100 తులాల బంగారం దోచేశారు



**: మెదక్ జిల్లా** పెద్ద శంకరంపేటలో భారీ చోరీ జరిగింది. చిలపల్లి గ్రామానికి చెందిన రాములు ఇంట్లో దొంగలు దాదాపు కిలో బంగారు నగలను అపహరించారు. పోలీసుల వివరాల ప్రకారం, రాములు పటేల్ తన కుటుంబసభ్యులు బాన్సువాడలో విందుకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది. ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని పని మనిషి గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. మరో మూడు ఇళ్లలో కూడా బంగారం చోరీకి గురైనట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు."మొత్తం ఐదు ఇళ్లకు తాళం వేసి ఉన్నాయి. అందరూ బంధువుల ఫంక్షన్?కి వెళ్లారు. ఇంటి తాళాలు పగలగొట్టారు. బంగారం పోయినట్టు మాకు సమాచారం అందింది. క్లూస్? టీమ్?తో పాటు మిగతా అన్ని టీమ్?లకు కూడా సమాచారం వచ్చింది. ఈ ఘటనలో ఎంత మేరకు బంగారం పోయిందని తెలుసుకుని కేసు నమోదు చేస్తాం. ఈ కేసును త్వరగా ఛేదిస్తాం. బాధితులు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడకూడదు. ఈ కేసును తొందరగా ఛేదించి బాధితులకు న్యాయం చేస్తాం" - రేణుకా రెడ్డి, సీఐ, మెదక్?దర్యాప్తు చేపట్టిన పోలీసులు : బాన్సువాడ నుంచి ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు పరిశీలించగా బీరువాలో భద్రపరిచిన సుమారు 100 తులాల బంగారు నగలు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. ఇంకా ఎంత మేర బంగారం అపహరించారని వివరాలు తెలియాల్సి ఉంది. వెంటనే సమాచారం అందుకున్న మెదక్? ఎస్పీ శ్రీనివాస్?, డీఎస్పీ ప్రసన్నకుమార్?, సీఐ అల్లాదుర్గ్?, రేణుక రెడ్డి ఘటనాస్థలికి చేరుకుని ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తు చేపట్టారు.మీ స్వగ్రామానికి గానీ, బంధువుల ఫంక్షన్?కు గానీ వెళ్లేటప్పుడు విలువైన బంగారు, వెండి వస్తువులు, నగదు ఇంట్లో ఉంచొద్దు. వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడమే ఉత్తమం. ఇంట్లో అయితే రహస్య ప్రదేశంలో మాత్రమే దాచుకోవాలి.మీ ఇంటికి మోషన్ సెన్సర్ లేదా సెంట్రల్ లాక్ సిస్టమ్, సెక్యూరిటీ అలారం అమర్చుకోవాలి. ఇంట్లో లేనప్పుడు పాలప్యాకెట్లు, పేపర్లు తలుపు ముందు జమవ్వకుండా చూడటం మంచిది. ఇంటి బయట, లోపల కొన్ని లైట్లు ఆన్‌లో ఉంచుకోవాలి.ఊరు, విహార యాత్రలకు వెళ్లే విషయం సోషల్ మీడియాలో(ఫేస్?బుక్?, ఎక్స్, ఇన్?స్టాగ్రామ్) పంచుకోవద్దు.ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.ఊరికి వెళ్లినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. చుట్టుపక్కల అనుమానాస్పదంగా తిరిగే వారిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుకోవాలి.

కాలనీల్లో స్వచ్ఛంద కమిటీలను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం.చోరీలకు ముందు దొంగలు కచ్చితంగా రెక్కీ నిర్వహిస్తుంటారు. పగటిపూట వేర్వేరు కారణాలతో వచ్చి కాలనీల్లో రెక్కీ చేసి రాత్రి దొంగిలిస్తుంటారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్?చేసి వెంటనే సమాచారమివ్వాలి.కొత్త నేరస్థులే దొంగలుగా : ప్రస్తుతం జరుగుతున్న దొంగతనాలు ఎక్కువగా కొత్త వ్యక్తులే దొంగలుగా మారుతున్నారు. పలు ఘటనల్లో పాత నేరస్థులతో పాటు కొత్త వారిని పోలీసులు గుర్తిస్తున్నారు. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం చాలా ఉంది. కొంతమంది అయితే చోరీలే తమ వృత్తిగా భావిస్తున్నారు. ఇలా రకరకాల కొత్త ఎత్తుగడలు వేసి ఎవరికీ అనుమానం రాకుండా దొంగతనాలకు పాల్పడుతున్నారు.

# సికెఎం డిగ్రీ కళాశాలలో మన గ్రంథాలయ జ్ఞానోత్సవం

**వరంగల్ మే15 (నమస్తే భారత్ ) :**

సి. కె. యం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వరంగల్ లో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం మరియు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారి ఆదేశాలను అనుసరించి 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో మన గ్రంథాలయ జ్ఞానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయపాల్ రెడ్డి , బిల్లాల శివుడు రచించిన పుస్తకాలను ఆవిష్కరించి వారిని ఘనంగా సన్మానించారు.ఉత్తమ గ్రంథాలయ వినియోగదారులకు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. గ్రంథాలయ కార్యక్రమాల విశిష్టతను తెలిపే విధంగా భారీ బ్యానర్ ను మరియు పుస్తక ప్రదర్శన, గ్రంథాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.ఏ. ధర్మారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షలకు విద్యార్థులు గ్రంథాలయాన్ని పరిపూర్ణశీగా వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి గ్రంథాలయ కార్యక్రమాల ద్వారా గ్రంధాలయంలో లభ్యమయ్యే పుస్తకాలు, ఎలెక్ట్రానిక్ వనరులు వాటి ఉపపయోగం గురించి విద్యార్థుల కు మరియు అధ్యాపకులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భముగా వొంగురు విజయ్ సేవ స్ఫూర్తి ఫౌండేషన్ ఎన్. జీ. ఓ. సంస్థ , అమెరికా




వారు గ్రంథాలయానికి పది వేల రూపాయల పుస్తకాలను విరాలము అందించుటకు మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఇలాంటి గ్రంథాలయ విజ్ఞాన కార్యమాన్ని నిర్వహించిన గ్రంధపాలకులు యెస్.అనిల్ కుమార్ ని ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమం లో డాక్టర్ కె. ల్. వి. వరప్రసాద్ రావు , డాక్టర్ బి.విజయపాల్ రెడ్డి, ఎన్ సీ సీ అధికారి కెప్టెన్ సతీష్ కుమార్, అయేషా, ఎస్. వెంకటేశ్వర్లు, బిల్లాల శివుడు, ఏ. హరిబాబు, స్రవంతి, సుమన్,అంజయ్య, రాజేష్, నాగరాజు, కళాశాల సూపరెండెంట్ జి.శ్రీనివాస్, గ్యానేశ్వర్, పాషా , జమున, సరిత, సురేష్, రామరాజు , అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మల్లెల. రామన్న మృతి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీకి,

**- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా కి తీరని లోటు.**

**- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి. టి యు సి ఐ జిల్లా నాయకులు మిట్టపల్లి. రాజేందర్.**

**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**


కామ్రేడ్ మల్లెల.రామన్న మృతి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీకి, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ కి తీరని లోటు అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి, టి యు సి ఐ జిల్లా నాయకులు మిట్టపల్లి. రాజేందర్ అన్నారు. శుక్రవారం రామన్న మరణ వార్త తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, మృతదేహాన్ని సందర్శించి, మృతదేహం పై ఎర్రగుడ్డ, మాస్ లైన్ జెండా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ రామన్న పార్టీ కార్యక్రమాలలో, ట్రేడ్



యూనియన్ కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటూ మణుగూరు ప్రాంతంలో పార్టీ విస్తరణకు, ట్రేడ్ యూనియన్ విస్తరణకు కృషి చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు మామిడి చెట్టు కొమ్మలు నరికే క్రమంలో ఇంటి రేకులపై నుండి క్రిందపడి మరణించడం బాధాకరమన్నారు. కామ్రేడ్ రామన్న మరణం వారి కుటుంబానికి,మణుగూరు ప్రాంత పార్టీకి, ట్రేడ్ యూనియన్ కి తీరని లోటు అన్నారు. కామ్రేడ్ రామన్న ఆశయ సాధన కోసం పార్టీ, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మణుగూరు ప్రాంతంలో పార్టీని, ట్రేడ్ యూనియన్ ను బలోపేతం చేయడమే కామ్రేడ్ రామన్నకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నాయకులు పి.సజీవరెడ్డి, బత్తుల. వెంకటేశ్వర్లు, జల్లా. అశోక్, వి. జానయ్య, ఆర్. ప్రభాకర్, జే. యాకయ్య, సత్యనారాయణ, మబ్బు. రాములు, , అయోధ్య, మల్సూరు, భరత్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ప్రయాణ సాకర్యార్థం తుగ్గలి నందు మార్కాపురం రైలును నిలపాలి

**ఏడిఆర్ఎం కు వినతి పత్రాన్ని అందజేసిన బిజెపి నాయకులు నవీన్ రెడ్డి.**





**తుగ్గలి మే 15(నమస్తే భరత్):-** ప్రజల ప్రయాణ సౌకర్యార్థం గుంతకల్ -- మార్కాపురం (57407), మార్కాపురం -- గుంతకల్ (57408) రైళ్ళను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలని గుంతకల్ లోని డిఆర్ఎం కార్యాలయం నందు అడిషనల్ డివిజన్ రైల్వే మేనేజర్ బి.ఎస్ శివప్రసాద్ కు బతికున్న నియోజకవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు నవీన్ రెడ్డి మాట్లాడుతూ తుగ్గలి రైల్వే స్టేషన్ సమీపంలో భారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన జొన్నగిరి గోల్డ్ మైన్స్,అశోకుని శిలా శాసనాలు,ప్రసిద్ధిగాంచిన పెరవలి రంగనాథ స్వామి ఆలయం తోపాటు నియోజకవర్గ కేంద్రం పత్తికొండ కూడా దగ్గర్లోనే ఉందన్నారు.అలాగే పత్తికొండ, తుగ్గలి మండలాలు చెందిన విద్యార్థులు,ఉద్యోగులు,వ్యాపారులు, రైతులు ప్రతిరోజూ గుంతకల్,డోన్, నంద్యాల,శ్రీశైలం ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం తగిన రైలు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గుంతకల్ -- మార్కాపురం మధ్య నడుస్తున్న ప్యాసింజర్ రైలును తుగ్గలిలో ఆపితే వేలాది మందికి ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.ప్రత్యేకంగా విద్యార్థులు విద్యాసంస్థలకు,చిన్న వ్యాపారులు వ్యాపార అవసరాలకు,రైతులు మార్కెట్ అవసరాలకు సులభంగా ప్రయాణించేందుకు ఈ హాల్ట్ ఎంతో దోహదపడుతుందని చెప్పారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే హాల్ట్ మంజూరు చేయాలని కోరారు. తుగ్గలి రైల్వే స్టేషన్ నందు రైలు నిలపాలని రైల్వే జీఎం కూడా హైదరాబాద్ కు వెళ్లి వినతి పత్రం అందజేస్తామని ఆయన తెలియజేశారు.తుగ్గలి రైల్వే స్టేషన్ నందు మార్కాపురం రైలు ఆగేంత వరకు నిరంతరం పోరాడుతానని ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.రైలు నిలుపుటకు వినతి పత్రం ఇవ్వడానికి తుగ్గలి గ్రామ ప్రజలు, రైతులు,ఆటో యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఏడిఆర్ఎం శివప్రసాద్ మాట్లాడుతూ తుగ్గలిలో మార్కాపురం ప్యాసింజర్ రైలు ఆపేందుకు చర్యలు చేపడతాయని,తాము రైల్వే బోర్డుకు తుగ్గలి లో రైలును ఆపాలని ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చక్రాల లక్ష్మన్న, మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మణస్వామి,ఆటో యూనియన్ నాయకులు శేఖర్,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మనూరు నారాయణ జన్మదిన వేడుకల్లో తన అనుచరులతో పాల్గొన్న తుగ్గలి నవీన్ రెడ్డి

**తుగ్గలి మే 15(నమస్తే భరత్):-** గుంతకల్ పట్టణంలో ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,ప్రముఖ నాయకుడు గుమ్మనూరు నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గ బీజేపీ నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఘనంగా పాల్గొని గుమ్మనూరు నారాయణకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తుగ్గలి నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గుమ్మనూరు నారాయణ గారు ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు , ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## ఖమ్మంలో వింత పరిస్థితి.. ముగ్గురు మంత్రులున్నా దవాఖానల్లో వసతులు సున్నా..!



**హైదరాబాద్ :** పేరుగొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది ఖమ్మంజిల్లా ప్రజల పరిస్థితి. అసెం బ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులయ్యారు. అందులో ఒకరు డిప్యూటీ సీఎం కూడా ఈ జిల్లా నుంచే ఉండటం విశేషం. అయితే క్యాబినేట్‌లో ముగ్గురు మినిస్టర్స్ ఉన్నా ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ దవాఖాన దుస్థితి ఏ మాత్రం మారడం లేదు. పలు దవాఖానల్లో లో వోల్టేజ్ సమస్యతో ఏసీలు, వైద్య పరికరాలు పని చేయకపోవడంతో రోగులు, వైద్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన హాస్పిటల్‌లో విద్యుత్ సరఫరాకు సరిపడా ట్రాన్స్‌ఫార్మర్లు లేక, లో వోల్టేజ్ సమస్యలతో ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు, బాలింతల విభాగంలో సైతం ఏసీలు పని చేయడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. 240 రావాల్సిన వోల్టేజ్ కేవలం 180 నుండి 200 మాత్రమే రావడంతో పరికరాలు తరచుగా కాలిపోతున్నాయని దవాఖాన వైద్య సిబ్బంది చెప్తున్నారు. అలాగే ఏసీలు లేక ఆపరేషన్ థియేటర్, ఐసీయూల నుంచి దుర్వాసన వస్తుందని సిబ్బంది ఆరోపిస్తున్నారు. పలు విభాగాల్లో అత్యవసర పరికరాలు కూడా పని చేయకపోవడంతో సరైన చికిత్స అందించలే కపోతున్నామని వైద్యుల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలో ఏసీలు పనిచేయక రోగులు, వైద్యులు ఇబ్బంది పడుతున్నారని సరిపడా ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చి, నాణ్యమైన విద్యుత్ అందించాలని రోగులు, సిబ్బంది కోరుతున్నారు.

## మైనర్ అమ్మాయిని కౌరవుల్లా వేధిస్తున్నారు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీపై బక్క జడ్సన్ మండిపాటు

**హైదరాబాద్ :** ఒక మైనర్ అమ్మాయిని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కౌరవుల్లా వేధిస్తున్నారని కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి కావాలనే బండి సంజయ్ కొడుకును కాపాడుతున్నాడని ఆరోపించారు. ఒక ఐపీఎస్ భార్యను చంపితే 48 గంటల్లో పోలీసులు పుణె వెళ్లి నిందితులను పట్టుకున్నారని అన్నారు. అలాంటిది ఇక్కడ ఉన్న వ్యక్తిని పట్టుకోలేరా అని ప్రశ్నించారు. గతంలో మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీని వేధిస్తే ఆమె ఇంగ్లండ్ పారిపోయి.. మమ్మల్ని వేశ్యలలాగా చూస్తున్నారని చెబితే అప్పుడు బీజేపీ ఒక్క మాట మాట్లాడలేదని తెలిపారు. అలాగే ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని పేర్కొన్నారు. బండి భగీరథ్ పోక్సో కేసుపై సిట్ విచారణ కాలయాపన కోసం వేశారని పేర్కొన్నారు. బండి భగీరథ్‌ను విచారణకు రమ్మని చెప్పి ఆయన రాకపోగా.. అసలు విచారణ అధికారులు కూడా రాలేదని అన్నారు. మొన్న మోదీ టూర్‌లో బండి సంజయ్ పేరు తీసేస్తే.. సీఎం రేవంత్ రెడ్డి నీకు నేను ఉన్నా అని తీసుకుపోయాడని బక్క జడ్సన్ తెలిపారు. బండి సంజయ్ కొడుకు రేవంత్ రెడ్డి ఇంట్లో ఉన్నాడని నాకు నిన్న పొద్దున ఫోన్ వచ్చిందని పేర్కొన్నారు. బండి భగీరథ్ చాలా జాగ్రత్తగా రేవంత్ రెడ్డి రక్షణలో ఉన్నాడని.. పోలీసులే అతడిని రక్షిస్తున్నారు, కానీ పోలీసులకే అతను దొరకడం లేదని చెప్పారు. లోకల్ మీడియా ఒక బ్రోకర్ మీడియా అయిపోయిందని.. బండి సంజయ్ పోక్సో కేసు మీద ఒక్క వార్త కూడా వేయలేదని మండిపడ్డారు. కొడుకుని



కాపాడుకోడానికి బండి సంజయ్ డబ్బులను నీళ్ల లాగా ఖర్చుపెడుతున్నాడని బక్క జడ్సన్ మండిపడ్డారు. బండి సంజయ్ కొడుకుని అరెస్ట్ చేయమన్నందుకు నన్ను అరెస్ట్ చేసి వేధించారని తెలిపారు. ఇంకోసారి రేవంత్ రెడ్డికి, బండి సంజయ్ కి ఎవరు ఓటు వేయంని అన్నారు. రేపు బండి సంజయ్ మీద ఈ మైనర్ అమ్మాయి పోటీ చేస్తే అతను చిత్తు చిత్తుగా ఓడిపోతాడని అన్నారు.. అప్పుడు ఆమెనే ఈడ్చుకుపోయి జర్నలిస్ట్ తెలిపారు.

## తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం: శ్రీధర్‌బాబు

**సంగారెడ్డి, మే 15 :** తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ. 650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్ శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగర్‌పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారి డార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల ్పతామని వెల్లడి ంచారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబ డులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యాని ంచారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా





అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలు తీసుకువచ్చాం: జగ్గారెడ్డిమంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని టీపీ సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరి శ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సం గారె డ్డి జిల్లాకు లాంటి కే ంద్ర సంస్థలను తీసుకువచ్చామని జగ్గారెడ్డి తెలిపారు.

## కన్న బిడ్డను అమ్మి మరో పెండ్లికి సిద్ధమైన తల్లి..అవమాన భారంతో భర్త ఆత్మహత్య



**హైదరాబాద్ :** వారిద్దరు ప్రేమించి పెండ్లి చేసుకున్నారు. వారి ప్రేమకు గుర్తుగా ఓ బిడ్డ కూడా జన్మించింది. కానీ, నవ మాసాలు మోసి కన్న బిడ్డను ఆ తల్లి కర్కశంగా వదిలేసి మరో వివాహం చేసుకో వడానికి సిద్ధమైంది. ఈ దారుణ సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి కొహెడలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కొహెడలో నివాసముండే పల్లపు గోవర్ధన్ అనే యువకుడిని సరిత అనే యువతి నాలుగేళ్లుగా ప్రేమించి ఇంట్లో తెలియకుండా అతడిని వివాహం చేసుకుంది. వీరిద్దరికి ఒక బిడ్డ పుట్టగా ఇటీవల ఆ బిడ్డను అమ్మేసి ఇంకొకరిని పెళ్లి చేసుకు నేందుకు సిద్ధమైంది. ఈ విషయంలో గోవర్ధన్ సరితను ఎన్ని సార్లు బతిమాలినా తనతో వచ్చేందుకు నిరాకరించినట్లు తెలిసింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన గోవర్ధన్ బలవ న్మరణానికి పాల్పడ్డాడు. డ్యూటీ ముగించుకొని ఇంటికి వచ్చిన గోవర్ధన్ ఎంతకు తలుపులు తీయక పోవడంతో అనుమానం ఇంటి చేసుకున్నాడు.

## వారంలో ఐదురోజుల పనిదినాలను అమలు చేయాలి : ప్రభుత్వానికి ఉద్యోగ జేఏసీ లేఖ



**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు అమలు చేస్తున్న 5 రోజుల పనిదినాలను తెలంగాణలోనూ అమలు చేయాలని ఉద్యోగ , ఉపాధ్యాయ,గెజిడెట్, వర్కర్స్, పెన్షర్ల జేఏసీ ప్రభుత్వానికి లేఖ రాసింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తం నెలకొన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కేంద్రం ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం కూడా వారంలో ఐదురోజుల పనిదినాలను అమలు చేయాలని జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు కోరారు .తెలంగాణ వార్తలుఈ విధానం వల్ల ఇంధన పొదుపుతో పాటు కాలుష్యం నివారణ, ఉద్యోగుల భద్రతను కాపాడుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం ఉద్యోగులు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బదులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విధులు నిర్వహించే అవకాశముంటుందని వెల్లడించారు .

ఈ పనిదినాల గురించి ఉద్యోగ జేఏసీ నాయకులు ప్రభుత్వాలకు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నామని, ఇప్పటి నుంచైనా రాష్ట్రంలో 5 దినాల పని విధానాన్ని అమలు చేయాలని లేఖలో ముఖ్యమంత్రి ని కోరారు.

## మహబూబాబాద్ జిల్లాలో దొంగల బీభత్సం.. పడుకున్న మహిళల మెడలో నుంచి బంగారం చోరీ

**తొర్రూరు, మే 15 :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామంలో గురువారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఆరుబయట నిద్రిస్తున్న మహిళల మెడలోని బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన గ్రామంలో కలకలం రేపింది. మొత్తం సుమారు ఎనిమిది తులాల బంగారం అపహరణకు గురైనట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి 12:30 గంటల సమయంలో నల్లటి దుస్తులు ధరించి, ముఖాలకు మాస్కులు కట్టుకొని, చేతులకు గ్లౌజులు వేసుకున్న ఇద్దరు దుం డగులు గ్రామంలోకి చొరబడ్డారు. గ్రామం చివర ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని ముందుగా తండా లింగమూర్తి ఇంటి వద్దకు



చేరుకున్నారు. ఆ సమయంలో లింగమూర్తి ఇంటి బయట నిద్రిస్తుండగా దొంగలు ఇంట్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అయితే ఇంటి వద్ద ఉన్న కుక్కలు మొరగడంతో లింగమూర్తి మేల్కొని దొంగలు అంటూ కేకలు వేయడంతో వారు పొలాల వైపు పారిపోయారు. అనంతరం రాత్రి ఒంటి గంట సమయంలో గ్రామ చివరలోని వెలికట్టె జమున ఇంటి వద్దకు చేరుకున్న దొంగలు, ఇంటి ముందు నిద్రిస్తున్న జమున మెడలోని నాలుగు తులాల బంగారు తాడును లాక్కునేందుకు యత్నించారు. ఈ క్రమంలో బాధితురాలు ప్రతిఘటించడంతో గుంజులాట జరిగింది. దీంతో తాడు సగం తెగిపోగా, ఒక భాగం దొంగల చేతికి, మరో భాగం బాధితురాలి వద్ద మిగిలింది. అరగంట తర్వాత మరో ఇంటి వద్ద కొండ పార్వతమ్మ, ఆమె భర్త లింగయ్య వేర్వేరు మంచాలపై ఇంటి ముందు నిద్రిస్తుండగా, దొంగలు పార్వతమ్మ మెడలోని మూడున్నర తులాల పుస్తెలతాడు, మూడు తులాల నల్లపూసల గొలుసును కట్టింగ్ ప్లేయర్‌తో కత్తిరించి అపహరించారు .పార్వతమ్మ కేకలు వేయడంతో మేల్కొన్న లింగయ్య దొంగలను వెంటాడినా, వారు చీకటిలో తప్పించుకున్నారు.

## అందుకే వాళ్లకు వణుకు పుడుతుంది: టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్, మే15:** కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు దొంగ ఓట్లతో గెలిచారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే వాళ్లకు వణుకు పుడుతుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డితో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరగనున్న సర్ ప్రక్రియపై సుదర్శన్ రెడ్డితో వారు చర్చించారు. అనంతరం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. 14 రాష్ట్రాల్లో సర్ ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. దుర్మార్గంగా ఓట్ల ప్రక్రియ జరిగిందంటూ మండిపడ్డారు. అందుకు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలే నిదర్శమన్నారు. దేశంలో 8.2 కోట్ల ఓట్లు




జోడిస్తే.. 5.90 లక్షల ఓట్లు తొలగించారని విమర్శించారు. బెంగాల్‌లో రాజకీయ సమీకరణాలు మారి అధికారంలోకి రావాల్సిన పార్టీలు ఓటమి పాలయ్యాయన్నారు. బెంగా ల్‌లో 90 లక్షల ఓట్లు తొలగించి.. 60 లక్షలు కలిపారని చెప్పారు. తెలంగాణలో వచ్చే రెండు ఏళ్లలో ఎన్నికలు లేవన్నారు. ఈ నేపథ్యంలో సర్ ప్రక్రియ ఏడాది జరపాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని తాము కోరామని టీపీసీసీ చీఫ్ తెలిపారు. పేదల ఓట్లు తొలగిస్తే వారు సరైన డాక్యుమెంట్లు ఇవ్వలేరన్నారు. ఈ నేపథ్యంలో అందుకు 3 నెలలు సమయం ఇవ్వాలని చెప్పారు. మూడు సార్లు బీఎల్‌వో వారి ఇంటికి వెళ్లి పరిశీలన చేయాల్సి ఉందని తెలిపారు.

కొన్ని చోట్ల బయట దేశస్థులు ఉన్నారనే నెపంతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా జరగాల్సి ఉందని ఆకాంక్షించారు. బీజేపీకి పడని ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఎవరి ఓట్లు వారే కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. జూన్ 25 నుంచి తెలంగాణలో తెలిపారు.


## మిల్లర్లు, అధికారుల నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు : గండ్ర వెంకటరమణారెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం లింగాల గ్రామంలో రైస్ మిల్ వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి రైతులు పంటలు పండిస్తే ప్రభుత్వ నిర్లక్ష్యంతో పంటలు ఆవేదన వ్యక్తం చేశారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ ఎల్బీనగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నిరసన

**హైదరాబాద్ :** పెట్రోల్ డీజిల్ ధరల పెంపునకు నిరసనగా ఎల్బీనగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. నిరంతరం అడ్డగోలుగా ధరను పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశరు. పెరుగుతున్న ఇంధన ధరల వల్ల సామాన్య ప్రజల జీవనం తీవ్రంగా దెబ్బతింటోందని, కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. ఇలాంటి అన్యాయ ధరల పెంపులను అడ్డుకునేందుకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ భవిష్యత్తులో కూడా ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని




తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ చైర్మన్లు, నియోజకవర్గ సీనియర్ నాయకులు, పలు డివిజన్ల అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, ఉద్యమకారులు, యువ నాయకులు, మహిళా నాయకులు, వివిధ విభాగాల అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు , పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ నేపాలీ ముఠా దోపిడీ కేసు.. ప్రధాన నిందితుల అరెస్ట్

**హైదరాబాద్, మే 15:** జవహర్‌నగర్ నేపాలీ ముఠా దోపిడీ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మమత అలియాస్ మీనా కడాయత్, ఆమె భర్త రమేశ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేపాల్ సరిహద్దుల్లో ఈ దంపతులు అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. చోరీ జరిగిన రోజు యజమాని ద్విచక్ర వాహనాన్ని తీసుకుని దుండగులు పరారయ్యారు. ఆ బైక్‌ను యాప్రాల్లోని పెట్రోల్ బంకు వద్ద వదిలి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఏజెంట్ భీమ్‌ను



పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన నిందితులను రేపటిలోగా హైదరాబాద్‌కు తరలించనున్నట్లు సమాచారం. అలాగే ఈ కేసులో మిగిలిన నిందితులు నేపాల్‌లో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కౌకూరు గోల్ఫ్ పాల్పడిన విషయం తెలిసిందే.

# నో వెహికల్ డే.. 10 కి.మీ ఎండలో సైకిల్ తొక్కుతూ సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చిన మంత్రి..

**విజయవాడ:** ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు సైతం నియోజకవర్గంలో సైకిల్ మీద తిరుగుతూ పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఏపీలో పలువురు ప్రజాప్రతినిధులు ఇంధన పొదుపు చర్యలు పాటిస్తున్నారు. ఇప్పటికే సీఎం, డిప్యూటీ సీఎం కాన్వాయ్ పరిమాణం తగ్గించుకున్న సంగతి తెలిసిందే. పలువురు మంత్రులు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి నిమ్మల రామానాయుడు.. సైకిల్ తొక్కుకుంటూ సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. సుమారు పది కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుకుంటూ వచ్చి.. సీఎం క్యాంప్ కార్యాలయం చేరుకున్నారు. సైకిల్ మీద సీఎం క్యాంప్ కార్యాలయానికి నిమ్మల రామానాయుడు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంధన పొదుపు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా ఏపీ ప్రభుత్వం నో వెహికల్ డే అమలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు సీఎం క్యాంపు కార్యాలయానికి సైకిల్ తొక్కుకుంటూ వచ్చారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వరకూ సుమారు పది కిలోమీటర్ల దూరం ఎండలో సైకిల్ తొక్కుకుంటూ వచ్చారు మంత్రి నిమ్మల. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శుక్రవారం పోలవరం నిర్వాసితులకు రూ.307 కోట్ల పరిహారం, పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి



నిమ్మల రామానాయుడు తన కాన్వాయ్ పక్కనపెట్టి.. సైకిల్ మీద సమావేశానికి వచ్చారు. మరోవైపు ప్రధానమంత్రి పిలుపు మేరకు ఇప్పటికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తమ కాన్వాయ్ వాహనాలను సగం మేరకు తగ్గించుకున్నారు. ఇదే స్ఫూర్తితో పలువురు ఏపీ మంత్రులు కూడా ఇంధన పొదుపు బాట పట్టారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్ సొంత కార్లను పక్కనబెట్టారు. అలాగే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సైతం వీరి సరసన చేరారు. కార్లకు బదులుగా సైకిళ్లు, ఎలక్ట్రిక్ బైక్‌లలో ప్రయాణిస్తూ, ప్రజల్లో ఇంధన పొదుపుపై చైతన్యం కల్పిస్తున్నారు. ఇక సైకిల్ మీద కార్యాలయానికి వెళ్లిన మంత్రి కొల్లు రవీంద్ర.. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి వాహన వినియోగాన్ని వీలైనంతగా తగ్గించుకోవాలని కోరారు. దేశం కోసం పొదుపు చేయటమనేది అందరి బాధ్యతగా పేర్కొన్నారు. ఇంధన పొదుపుతో పాటుగా.. ఇళ్ల మీద సోలార్ కనెక్షన్ ఏర్పాటు కోసం ప్రజలు ముందుకు రావాలని కోరారు. మరోవైపు అద్దంకిలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్.. ఎస్కార్ట్, కాన్వాయ్ వాహనాలు పక్కనపెట్టారు. తన సొంత వాహనంలోనే పర్యటనకు వెళ్లారు. నెల్లూరు పర్యటించారు.

# ఏపీ సీఎస్ సాయి ప్రసాద్ పదవీకాలం పొడిగింపు



**అమరావతి, మే 15:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగించేందుకు కేంద్రం అంగీకరించింది. జూన్ 1 నుంచి నవంబర్ 30 వరకు ఆయన సీఎస్‌గా కొనసాగనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర సాధారణ పరిపాలన శాఖ(డీఓపీటీ) అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. (ఆల్ ఇండియా సర్వీసెస్) రూల్ 16(1)(1958 ప్రకారం కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డీఓపీటీ అండర్ సెక్రటరీ రాజేశ్ కుమార్ యాదవ్ లేఖలో స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోనే(మే నెల) సాయి ప్రసాద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. ఆయన పదవీకాలం అనుమతిచ్చింది.

# ప్రధాని మోదీ పిలుపుతో కొత్త కారు కొనుగోలు చేసిన ఏపీ ఎమ్మెల్సీ.. ఓహో ఆయన అలా ఆలోచించారా!

**అమరావతి, మే 15:** ప్రధాని మోదీ పిలుపుతో ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నేతలు పొదుపు బాట పట్టారు. ఇంధన పొదుపు కోసం కాన్వాయ్‌లో వాహనాలు తగ్గించుకున్నారు. కానీ ఏపీ బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కాస్త భిన్నంగా ఆలోచించారు. ఇంధనం పొదుపు చేసేందుకు డీజిల్, పెట్రోల్ కార్లను పక్కన పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ కార్ల స్థానంలో కొత్తగా ఓ ఎలక్ట్రిక్ కారును కొనగోలు చేశారు. దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు మంత్రం గట్టిగానే వినిపిస్తోంది. ప్రధాని మోదీ పిలుపుతో ప్రజా ప్రతినిధులు, అధికారులు కాన్వాయ్‌లో వాహనాలు తగ్గించుకుంటున్నారు. కొంతమంది ప్రజా రవాణాను ఉపయోగిస్తుంటే.. మరికొందరు బైక్‌లు, సైకిళ్లపై విధులకు హాజరవుతున్నారు. ప్రధాని మోదీ పిలుపుతో ఆంధ్రప్రదేశ్‌లోనూ



ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు కాన్వాయ్‌లోని వాహనాలను కుదించుకున్నారు. ఏపీ కేబినెట్‌లో ప్రభుత్వ పరంగా పొదుపు ఎలా చేయాలో చర్చించారు.. ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ప్రధాని మోదీ పిలుపుతో బీజేపీ ఎమ్మెల్సీ ఒకరు ఇంధనం ఆదా చేసేందుకు ఏకంగా కొత్త ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేశారు. ఆయనే స్వయంగా వీడియోను పోస్ట్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కొత్తగా ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా దేశ ప్రజలను ప్రేరేపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పిలుపును ఆదర్శంగా తీసుకుని.. తాను కూడా పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగాన్ని తగ్గిస్తూ సాధ్యమైనంత మేరకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వైపు అడుగులు వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అందుకే ప్రధానమంత్రి మోదీ స్ఫూర్తితో స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన నూతన ఎలక్ట్రిక్ వాహనాన్ని కొనుగోలు చేసినట్లు వీడియోను విడుదల చేశారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన, కాలుష్యరహిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు. నేతలు, ప్రజా ప్రతినిధులు కాన్వాయ్‌లో వాహనాలు తగ్గించుకోవడం, బైక్‌లను ఉపయోగిస్తుంటే సోము వీర్రాజు మాత్రం కాస్త భిన్నంగా ఆలోచించి ఎలక్ట్రిక్ కారు కొనుగోలు చేశారు. ఇదిలా ఉంటే.. ఏపీలో కొంతమంది ఎమ్మెల్యేలు కూడా ఇంధన పొదుపుబాటపట్టారు. నియోజకవర్గాల్లో పర్యటిస్తున్న కొందరు ఎమ్మెల్యేలు కాన్వాయ్‌ను పూర్తిగా పక్కనపెట్టి బైక్‌లపై వెళుతున్నారు. గురువారం అమరావతిలో కేబినెట్ సమావేశం నిర్వహించగా చాలామంది మంత్రులు ఒక్కకారుతో వచ్చారు. ప్రధాని మోదీ పిలుపుతో చాలామంది విద్యుత్ వాహనాలను కొనుగోలు చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.. చెబుతున్నారు.

# భార్యపై కోపంతో నాలుగేళ్ల కుమార్తెను బావిలో పడేసిన తండ్రి



**కోరుకొండ, మే 15:** భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ.. అభం శుభం తెలియని ఒక పసిప్రాణాన్ని బలితీసుకుంది. కన్న తండ్రే కాలయముడుగా మారి కూతురిని బావిలోకి నెట్టి చంపేసిన అమానుష ఘటన కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాదరాడ గ్రామానికి చెందిన రామవరపు రాజు, అతని భార్య మధ్య గత కొంతకాలంగా తరచూ గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం కూడా దంపతుల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన రాజు, భార్యపై ఉన్న కక్షతో, ఏ పాపం తెలియని చిన్నారి లహరిని తీసుకువెళ్లి సమీపంలోని ఒక బావిలో పడేశాడు. నీటిలో మునిగి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందింది లహరి. అప్పటి వరకు కళ్లముందే ఆడుకున్న బిడ్డ నిర్జీవంగా పడి ఉండటం చూసి తల్లి, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న కోరుకొండ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కన్నకూతురిని పొట్టనబెట్టుకున్న రాజును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# గుంటూరు పట్టాభిపురం రైతు బజార్‌కు మహర్దశ: కేంద్ర మంత్రి పెమ్మసాని

**గుంటూరు, మే 15 :** జిల్లాలోని రైతులకు, సామాన్య వినియోగదారులకు మరింత మెరుగైన వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగరంలోని ప్రధాన వాణిజ్య కేంద్రాలలో ఒకటైన పట్టాభిపురం రైతు బజార్‌ను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. దాదాపు రూ. 6 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న నూతన భవన నిర్మాణ పనులకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అధికారికంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ..'గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఈ భవన నిర్మాణం ఇన్నాళ్లూ జాప్యం జరిగింది. 9 నెలల్లోనే నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశిస్తున్నాం. రైతులకు, వినియోగదారులకు



మేలు చేయడమే లక్ష్యం' అని అన్నారు. ఇదిలా ఉంటే.. సుమారు 11,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపుదిద్దుకోనున్న ఈ భవనం, అటు రైతులకు, ఇటు కొనుగోలుదారులకు అన్ని రకాల ఆధునిక సౌకర్యాలను అందించనుంది. ఈ భవనంలో మొత్తం 100 షాపులను ఏర్పాటు చేయనుండగా, అందులో 60 షాపులను నేరుగా రైతులకు, మరో 30 షాపులను డ్వాక్రా మహిళల ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేకంగా కేటాయించారు.

# భూగర్భ జలాలు పెంచడానికి కృషి చేయాలి: మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ, మే 15:** ఓఅండ్ఎం పనులు, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదటి సంవత్సరంలోనే రెండు విడతలుగా ఓఅండ్ఎం పనుల కోసం రూ.708 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. నేడు కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, అత్యవసర మరమ్మతుల పనుల కోసం రూ.397 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత వంటి కనీస నిర్వహణ పనులు చేయలేదని విమర్శించారు. అత్యవసర పనుల కోసం రూ.10 లక్షలు దాటితే.. కాలయాపన లేకుండా, 7 రోజుల్లోనే షార్ట్ టెండర్లు పిలిచేలా కేబినెట్ ఆమోదించిందని అన్నారు. ఖరీఫ్ నాటికి ఓఅండ్ఎం పనులు పూర్తిచేసేలా సీఈ స్థాయి నుంచి కిందిస్థాయి అధికారుల వరకు పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు. ఓఅండ్ఎం పనులకు సంబంధించి ప్రతివారం పనుల వివరాలు, వర్క్ ప్రోగ్రెస్ రిపోర్టు అందించాలన్నారు. జలధారకు, ఓఅండ్ఎం పనులను కూడా సమన్వయం చేసి.. భూగర్భ జలాలు పెంచడానికి కృషి చేయాలని సూచించారు. ఈనెలలో జలధారపై కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్, ముఖ్యమంత్రి చంద్రబాబు.. కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులతో



కాన్ఫరెన్స్ నిర్వహిస్తారని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌కు ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్, కడా కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, సీ ఈలు, ఎస్ఈలు, హాజరయ్యారు.

# టీటీడీకి చెన్నై భక్తుడు ఇన్నోవా కారు విరాళం



**తిరుమల :** ఆపద మొక్కులవాడు.. ఆపద్బాంధవుడు తిరుమల వేంకటేశ్వరస్వామికి చెన్నైకు చెందిన భక్తుడు పోసన ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ మగేష్ సుందర్ శుక్రవారం రూ.40 లక్షలు విలువచేసే టోయోటా ఇన్నోవా హైక్రాస్ వి.జెడ్ మోడల్ కారు ను విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయం ఎదుట కారుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథంకు కారు తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. స్వామివారి దర్శనానికి 24 గంటల సమయం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి నిలబడ్డారు.

# ఏపీకి ఏఎంసీఏ ప్రాజెక్టు.. ఎక్స్‌లో పవన్ కళ్యాణ్ స్పందన

**అమరావతి, మే 15:** శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. పుట్టపర్తిలో రూ. 15,803 కోట్ల పెట్టుబడితో ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 7,500 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏఎంసీఏ ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి పవన్ కృతజ్ఞతలు






తెలియజేశారు. 'రక్షణ, ఏరోస్పేస్, డీప్ టెక్నాలజీ రంగాలలో ఆంధ్రప్రదేశ్ ఒక శక్తి కేంద్రంగా మారే ప్రయాణంలో ఇది ఒక కీలకమైన మైలురాయి. రూ.15,800 కోట్ల పెట్టుబడితో 650 ఎకరాలలో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ ఁ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌తో పాటు ప్రధాన రక్షణ, డ్రోన్ ఎకోసిస్టమ్ ప్రాజెక్టులను స్థాపించడం అనేది, నవకల్పన ఆధారిత వృద్ధి, వ్యూహాత్మక స్వావలంబన దిశగా ఒక చరిత్రాత్మక ముందడుగు. సాంకేతిక పురోగతిని వేగవంతం చేయడంతో పాటు, 7,500కు పైగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని అంచనా. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. భారతదేశ వ్యూహాత్మక రక్షణ వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ పాత్రను బలోపేతం చేయడానికి నిరంతరం మద్దతు ఇస్తున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్‌సింగ్‌కు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పోస్ట్ చేశారు.

# గుంటూరు జిల్లాలో ఫుడ్ పాయిజన్ కలకలం.. 50 మందికి అస్వస్థత

**గుంటూరు జిల్లా, మే 15 :** గుంటూరు జిల్లాలో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో జరిగిన ఈ ఘటనలో దాదాపు 50 మంది గ్రామస్థులు అస్వస్థతకు గురయ్యారు. స్థానికంగా ఉన్న బేతస్థ ప్రార్థనా మందిరంలో ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భోజన వసతులు కల్పించారు. అయితే నిన్న (గురువారం) రాత్రి మిగిలిపోయిన ఆహారాన్ని ఈరోజు (శుక్రవారం) కొందరు తిన్నట్లు సమాచారం. ఆహారం పాడై ఉండటంతో తిన్న కాసేపటికే పలువురు అస్వస్థతకు గురయ్యారు. విషమంగా ఆరుగురి ఆరోగ్యం..ఆహారం తిన్న కొద్ది గంటల్లోనే పలువురికి వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. ఒక్కసారిగా గ్రామంలో పలువురు అస్వస్థతకు గురికావడంతో స్థానికులు ఆందోళనకు




గురయ్యారు. పరిస్థితి విషమంగా మారడంతో బాధితులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న ఆరుగురిని మెరుగైన చికిత్స కోసం తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. కొత్తరెడ్డిపాలెంలో భయాందోళనలు ఈ ఘటనతో కొత్తరెడ్డిపాలెం గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. మిగిలిపోయిన ఆహారాన్ని సరైన విధంగా నిల్వ చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఆహారం త్వరగా పాడయ్యే అవకాశం ఉండటంతో సూచిస్తున్నారు.

# శుభ కార్యాలకు విరామం!

**కలికిరి (తిరుపతి):** గురువారం నుంచి బాజా భజంత్రీలు, మంగళవాయిద్యాలు మూగబోయాయి. కల్యాణ మండపాలు బోసిపోయాయి. పురోహితులు పంచాంగాలు చుట్టేశారు. షామియానాలు, అలంకరణ సామగ్రిని యజమానులు అటకెక్కించేశారు. వంటవాళ్ళు ప్రత్యామ్నాయాలు చూసుకుంటున్నారు. ఫిబ్రవరి నుంచి మే 13 వరకూ తెలుగు లోగిళ్ళను వివిధ రకాల శుభకార్యాలతో కళకళలాడించిన ముహూర్తాలు నెల రోజుల పైబడి సెలవు తీసుకుంటున్నాయి. గురువారం నుంచి మూడు రోజులు ముహూర్తాలు లేక ఎలాంటి శుభకార్యాలకు అవకాశం లేకుండా పోయింది. ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం రానుండడంతో జూన్ 20 వరకూ



మంచి రోజులు లేవని పురోహితులు చెపుతున్నారు. జూన్‌లో చివరి 8 రోజులు మంచి ముహూర్తాలున్నాయని పండితులు వివరిస్తున్నారు. జూలైలో మరో నాలుగు రోజులు మాత్రమే ముహూర్తాలున్నాయిని ఆ తరువాత చతుర్మాసం తదితర కారణాలతో ఆగస్టులో 11 రోజులు, సెప్టెంబరులో 4, అక్టోబరులో మరో 4 రోజులు మాత్రం పురోహితులు అంటున్నారు.

# నందిగ్రామ్ ఎమ్మెల్యే సీటుకు రాజీనామా చేసిన సువేందు అధికారి

**పశ్చిమ బెంగాల్:** పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో 15 ఏళ్ల మమతా బెనర్జీ పాలన ముగిసింది. ఇక, బెంగాల్ బీజేపీ సీఎంగా నియమితులైన సువేందు అధికారి.. నందిగ్రామ్, భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి గెలిచారు. నిబంధనల ప్రకారం ఆయన ఏదో ఒక సీటుకే పరిమితం కావాలి. ఈ నేపథ్యంలో నందిగ్రామ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్పీకర్‌కు రాజీనామా లేఖ అందించారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణస్వీకారం చేశారు. అయితే, ఈ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి గెలిచిన సువేందు.. భవానీపూర్ ఎమ్మెల్యేగా కొనసాగాలని నిర్ణయించుకున్నారు. నందిగ్రామ్ సీటుకు శుక్రవారం ఆయన రాజీనామా



చేశారు. ఈ మేరకు నందిగ్రామ్ ఎమ్మెల్యేగా తన రాజీనామా లేఖను స్పీకర్ రతీంద్ర బోస్‌కు ముఖ్యమంత్రి శుక్రవారం అందజేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం రెండు స్థానాల నుంచి విజయం సాధించినప్పటికీ ఒక సీటులో మాత్రమే కొనసాగాలి. మరో స్థానాన్ని రెండు వారాలలోపు వదులుకోవాల్సి ఉంటుంది. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి సువేందు పోటీ చేశారు. నందిగ్రామ్‌లో టీఎంసీ అభ్యర్థి, తన మాజీ సన్నిహితుడిపై సువేందు 9,655 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇక, భవానీపూర్‌లో టీఎంసీ అధినేత్రి, మాజీ సీఎం మమతా బెనర్జీని 15,105 ఓట్ల తేడాతో ఓడించారు. 2021 ఎన్నికల్లోనూ మమతాపై సువేందు అధికారి గెలుపొందారు. నందిగ్రామ్‌లో దాదాపు 2 వేల ఓట్లతో దీదీ ఓటమి పాలయ్యారు. నందిగ్రామ్ ఎమ్మెల్యేగా రాజీనామా చేసిన తర్వాత సువేందు మాట్లాడుతూ.. భవానీపూర్ ఎమ్మెల్యేగా తాను ప్రమాణస్వీకారం చేశానని అన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం నిబంధనల ప్రకారం ఒక సీటును వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. అయితే, నందిగ్రామ్‌లో అభివృద్ధి కొనసాగుతుందని, నియోజకవర్గ ప్రజలకు తాను దూరమయ్యాయని భావించొద్దని అన్నారు. ఫిరోజా బీబీ సమయం నుంచి కూడా తాను నియోజకవర్గం కోసం కృషిచేస్తున్నట్టు చెప్పారు. ఈ స్థానానికి ఆరు నెలల్లో ఉప-ఎన్నిక జరగుతుంది. అక్కడ నుంచి బీజేపీ తరఫున సంజీవ్ సన్యాల్ పోటీచేసే అవకాశం ఉంది. బెంగాల్ ఆర్థిక మంత్రిగా ఆయననే నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. బెంగాల్‌లో 15 ఏళ్లపాటు కొనసాగిన మమతా ముగిసిపోయింది.

# విజయ్ సీఎం కావడంపై.. చిరునవ్వే రజనీకాంత్ రియాక్షన్.. ఆయన కుమార్తె మాత్రం ఇలా..!!

**తమిళనాడు :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే 108 సీట్లు సాధించి, అతిపెద్ద పార్టీగా అవత రించడం.. చిన్న పార్టీల మద్దతుతో విజయ్ సీఎం కావడం.. అసెంబ్లీలో బలం నిరూపించుకోవడం మనకు తెలిసిందే. తమిళనాడు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన విజయ్‌కు తమిళ నటులతోపాటు తెలుగు నటులు, రాజకీయ నేతలు కూడా అభినందనలు తెలిపారు. అయితే టీవీకే గెలిచాక ట్వీట్ చేసిన రజనీకాంత్.. ఆ తర్వాత మాత్రం విజయ్ గెలుపు పట్ల మీడియా అడిగినా సరే స్పందించలేదు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 108 సీట్లు సాధించిన టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించడం.. కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర చిన్న పార్టీల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. మే 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాక.. మే 10న విజయ్ తమిళనాడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. దక్షిణాదికి చెందిన సినీ నటులు, రాజకీయ నేతలు, ఇతర ప్రముఖులు అభినందనలు తెలిపారు. సోషల్ మీడియాలోనైతే విజయ్‌కు అభినందనల సందేశాలు పోటెత్తాయి.



విజయ్ సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత మే 12న ఓ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. సూపర్ స్టార్ రజనీకాంత్ చెన్నై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో కనిపించగా.. మీడియా ఆయన్ను విజయ్ సీఎం కావడం పట్ల మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించింది. దీనికి రజనీకాంత్ నవ్వుతూ.. చేతులు జోడించి నమస్కరిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. అంతే గానీ నోరు తెరిచి తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

ఈ ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత తమిళ మీడియా రజనీకాంత్ చిన్న కుమార్తె సౌందర్యను.. తమిళనాడు ఎన్నికల్లో విజయ్ పార్టీ గెలవడం పట్ల మీ స్పందన ఏంటని అడిగింది. రజనీకాంత్ నవ్వుతూ సమాధానం దాటవేయగా.. సౌందర్య రజనీకాంత్ మాత్రం నేరుగా సమాధానం ఇచ్చారు. విజయ్ గెలుపు చరిత్రాత్మక విజయం అన్న సౌందర్య.. విజయ్ అన్న మంచి చేస్తారని ప్రజలు ఆశిస్తు న్నారన్నారు. విజయ్ అన్న, టీవీకే ప్రజలకు మంచి చేస్తారన్న నమ్మకం తనకు ఉందని.. విజయ్ అన్న విజయం సాధించినందుకు మా కుటుంబం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు.. మా కుటుంబం తరఫున విజయ్ అన్నకు ఆల్ ది బెస్ట్ అని సౌందర్య వ్యాఖ్యానించారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు విజయ్‌ను అభినందిస్తూ రజనీకాంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. కానీ నేరుగా మాత్రం స్పందించలేదు. అంతే కాదు ఎన్నికల్లో ఓడిన డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ నివాసానికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. అంతకు ముందు జననాయగన్ సినిమా ఆన్‌లైన్లో రిలీజ్ కావడం పట్ల కూడా ఆయన బాధను వ్యక్తం చేశారు. రజనీకాంత్ కూడా గతంలో తమిళనాడులో రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించారు. చివరి నిమిషంలో ఆయన మనసు మార్చుకుని వెనక్కి తగ్గారు. అయితే చేసుకున్న కొట్టారు.

# సీఎం విజయ్ నా కాళ్లపై పడ్డారు.. కరూర్ తొక్కిసలాటలో కుమార్తెను కోల్పోయిన మహిళ



**తమిళనాడు :** సినిమా నుంచి రాజకీయాల్లోకి వచ్చిన దళపతి జోసెఫ్ విజయ్.. తమిళనాడు ఎన్నికల్లో మొదటిసారి పోటీచేసి విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. అయితే, ఆయన రాజకీయ జీవితంలో కరూర్ తొక్కిసలాట ఘటన ఓ పీడకలగా మిగిలి పోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. గతేడాది సెప్టెంబరులో కరూర్‌లో రాజకీయ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా తొక్కిసలాట జరిగి 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ ఘటనలో తన కుమార్తెను కోల్పోయిన ఓ మహిళ ఇంటికి విజయ్ వెళ్లి పరామర్శించి, ఆమె కాళ్లపై పడ్డారు. తమిళనాడు ఎన్నికల్లో దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అనూహ్య విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జోసెఫ్ విజయ్ పాలనలో తనదైన ముద్రవేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రార్థనా స్థలాలు, విద్యా సంస్థలు, బస్టాండ్ల సమీపంలో ఉండే మద్యం దుకాణాలు మూసివేత, 21 ఏళ్ల నిండినవారికే మద్యం అమ్మకాలు వంటి ఆదేశాలు జారీచేశారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏను 58 నుంచి 60 శాతానికి పెంచారు. ఇదే సమయంలో ఆయన వివాదాల్లోనూ చిక్కుకుంటున్నారు. ప్రమాణస్వీకారం రోజున తమిళ రాష్ట్రగీతానికి అవమానం, తన వ్యక్తిగత జ్యోతిష్యుడ్ని ముఖ్యమంత్రిగా ఓఎస్డీగా నియమించి విమర్శలను ఎదుర్కొన్నారు. దుమారం రేగడంతో ఆ నియామకాన్ని రద్దు చేశారు. అయితే, విజయ్ గతేడాది సెప్టెంబరులో కరూర్ ప్రాంతంలో విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుని 41 మంది ప్రాణాలు కోల్పోగా... పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన విజయ్‌ను ఆత్మరక్షణలో పడేయగా.. ఆయన తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలను మహాబలిపురంలో రిసార్ట్‌కు రప్పించి, వారిని పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.20 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. తొక్కిసలాటలో కుమార్తెను కోల్పోయిన ఓ మహిళ ఇంటికి వెళ్లి విజయ్ పరామర్శించారు. ఈ సమయంలో దుఃఖాన్ని చూసి విజయ్ తట్టుకోలేకపోయారు. ఆయన కూడా కన్నీటి పర్యంతమై.. ఆమె కాళ్లు పట్టుకుని క్షమాపణలు కోరారు. ఈ సంఘటన గురించి తాజాగా బాధిత మహిళ బీబీసీతో పంచుకున్నారు. "తొక్కిసలాట ఘటన తర్వాత మమ్మల్ని పరామర్శించిన విజయ్ మాకు ధైర్యం చెప్పారు.. అండగా ఉంటానని హామీ ఇచ్చారు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.. మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చానని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రాన్ని మార్చేస్తామని ఆయన మాటిచ్చారు.

# వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లో నీట్ పరీక్ష నిర్వహణ.. కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే 15:** ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశానికి మే 3న దేశవ్యాప్తంగా పరీక్ష నిర్వహించగా.. 22. 39 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. అయితే, పరీక్షకు 48 గంటల ముందే ప్రశ్నా పత్రం లీక్ అయినట్టు తేలింది. దీంతో పరీక్షను ఎన్టీయే రద్దు చేసి.. జూన్ 21న మళ్లీ నిర్వహించాలని నిర్ణయించింది. తరుచూ నీట్ వివాదాల్లో చిక్కుకోవడంతో కేంద్ర ప్రభుత్వం దీనికి చెక్ పెట్టేలా.. ఇకపై ఆన్‌లైన్‌లో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రకటన చేశారు.

దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ మెడికల్ కాలేజీల్లోని ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ వంటి వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన నీట్ యూజీ పేపర్ లీక్ అంశం సంచలనం సృష్టించింది. దాంతో పరీక్షను రద్దు చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ.. జూన్ 21న మళ్లీ నిర్వహించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది నుంచి నీట్ నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.



నీట్‌ను ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తామని ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.."నీట్ రీ ఎగ్జామ్ తేదీ ఖరారైంది. జూన్ 21న నిర్వహిస్తాం.. ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం.. ఇప్పటికే సీబీఐ ఈ కేసును విచారిస్తోంది.. లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు చేపడతాం... విద్యార్థులకు ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం.. వాళ్లు నష్టపోకూడదనే ఉద్దేశంతో పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నాం. వారి భవిష్యత్తు బాగుండేలా చూడటమే మా మొదటి లక్ష్యం.. మా ప్రధాన కర్తవ్యం పరీక్ష పారదర్శకంగా నిర్వహించడమే.. ఏటా ఎన్టీఏ కోటి మందికి పరీక్షలు నిర్వహిస్తోంది. అలాంటింది పేపర్ ఎలా లీక్ అయ్యింది.. ఎవరి ద్వారా బయటకు వెళ్లిందనే పూర్తి వివరాలు దర్యాప్తులో బయటకువస్తాయి. ఈసారి ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా నిర్వహిస్తాం... రీ ఎగ్జామ్ కోసం తమకు నచ్చిన సెంటర్‌ను విద్యార్థులు ఎంపిక చేసుకోడానికి వారం రోజులు సమయం ఇస్తున్నాం.. జూన్ 14న హాల్ టిక్కెట్లు విడుదల చేస్తాం.. పరీక్ష కోసం మళ్లీ దరఖాస్తు, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారం చూసి విద్యార్థులు ఆందోళనకు గురికావద్దు.. పరీక్ష రద్దు చేయడం కలిగిన ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని రీఎగ్జామ్‌లో విద్యార్థులకు అదనంగా 15 నిమిషాల సమయం ఇవ్వనున్నాం" అని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. వచ్చే ఏడాది నుంచి నీట్ యూజీ పరీక్షలు కంప్యూటర్ ఆధారితంగా జరుగుతాయని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై అన్నారు.

# నీట్ రీ ఎగ్జామినేషన్ తేదీని ప్రకటించిన ఎన్‌టీఏ.. విద్యార్థులకు కీలక సూచన

**హైదరాబాద్, మే 15:** పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో మే 3న నిర్వహించిన నీట్ ఎగ్జామ్‌ను రద్దు చేసిన ఎన్‌టీఏ.. మే 21న మరోసారి పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ సారి ఎగ్జామ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఎగ్జామ్‌కు సంబంధించిన అప్డేట్స్, ఇతర సమాచారం కోసం తమ అఫీషియల్ ఛానెళ్లను చూడాలని తల్లిదండ్రులు, నీట్ రాసే అభ్యర్థులకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సూచించింది. పేపర్ లీక్ వివాదం కారణంగా నీట్-యూజీ 2026 ఎగ్జామ్ రద్దయిన సంగతి తెలిసిందే. దీంతో జూన్ 21న మరోసారి పరీక్ష నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్ట్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శుక్రవారం ప్రకటించింది. దీంతో వైద్య విద్య చదవడం కోసం సన్నద్ధం అవుతోన్న లక్షలాది మంది ఆశావహులు మరోసారి నీట్ పరీక్షను రాయాల్సి ఉంటుంది. నీట్ ఎగ్జామ్ రీ షెడ్యూల్ విషయాన్ని ఎన్‌టీఏ ఎక్స్ హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. ఆది వారం, జూన్ 21న నీట్ యూజీ-2026 రీ ఎగ్జామినేషన్‌ను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. ఈ విషయమై భారత ప్రభుత్వం నుంచి అనుమతి



పొందినట్లు వెల్లడించింది. ఏదైనా సమాచారం, పరీక్షకు సంబంధించిన అప్డేట్స్ కోసం తమ అధికారిక కమ్యూనికేషన్ ఛానెళ్ల మీద ఆధారపడాలని నీట్ క్యాండిడేట్స్, తల్లిదండ్రులకు ఎన్‌టీ సూచించింది. గురువారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద ప్రధాన్ అధ్యక్షత సీనియర్ అధికారులతో అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో నీట్ రీ ఎగ్జామినేషన్ విషయమై చర్చించారు. మే 3వ తేదీన నీట్ ఎగ్జ?మ్ జరగ్గా.. దానికి కొన్ని వారాల ముందే గెస్ పేపర్ పేరిట ఓ ప్రశ్నాపత్రం వాట్సాప్, టెలిగ్రామ్‌లలో వైరల్ అయ్యింది. ఇందులో ఉన్న ప్రశ్నలు పెద్ద సంఖ్యలో నీట్ ఎగ్జామ్‌లోనూ వచ్చాయి. ఈ గెస్ పేపర్లోని దాదాపు 120 నుంచి 140 ప్రశ్నలు ఫైనల్ ఎగ్జామ్ పేపర్‌తో మ్యాచ్ అయ్యాయి. దీంతో వివాదం చెలరేగింది.

తొలుత నీట్ పేపర్ లీకైందనే రూమర్లను ఎన్‌టీ కొట్టిపారేసింది. కానీ వివిధ రాష్ట్రాల్లోని కోచింగ్ సెంటర్లు, దళారుల అనుమాస్పద చర్యలపై పోలీసులు, కేంద్ర విచారణ సంస్థలు విచారణ ప్రారంభించాయి. రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా, బిహార్, కేరళలోని కొరియర్ నెట్‌వర్క్‌లు, ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌లు, కోచింగ్ సర్కిళ్ల ద్వారా పేపర్ కాపీలు సర్క్యులేట్ అయ్యాయని దర్యాప్తు అధికారుల వెల్లడించారు. గెస్ పేపర్ పేరిట ఉన్న డాక్యుమెంట్‌లో 410 ప్రశ్నలు ఉండగా.. ఇందులోని కెమిస్ట్రీ సెక్షన్‌లో ఉన్న దాదాపు 120 ప్రశ్నలు నీట్ పరీక్ష పేపర్‌తో సరిపోలాయని సమాచారం. నీట్ పరీక్ష జరగడానికి 15 రోజుల నుంచి నెల రోజుల ముందే విద్యార్థుల మధ్య ఈ గెస్ పేపర్ సర్క్యులేట్ అయ్యింది. ఎగ్జామ్‌కు 42 గంటల ముందు వాట్సాప్ గ్రూపుల్లోనూ ఈ గెస్ పేపర్ షేర్ అయ్యింది. దీంతో మే 3న జరిగిన నీట్-యూజీ 2026ను రద్దు చేస్తున్నట్లు మే 12వ తేదీన ఎన్‌టీఏ అధికారికంగా ప్రకటించింది. పరీక్ష ప్రక్రియ సమగ్రత తీసుకున్నట్లు వెల్లడించింది.

# అది వీసా 'మాఫియా' గుడి.. చిలుకూరు బాలాజీ ఆలయంపై అమెరికా సెనేటర్ అనుచిత వ్యాఖ్యలు




**హైదరాబాద్, మే 15:** హెచ్-1 బీ వీసా, ఓపీటీ వంటి కార్యక్రమాలు వీసా మాఫియాకు అడ్డగా మారాయని.. అమెరికన్ల ఉద్యోగాలను కొల్లగొడతున్నారని ఆ దేశ సెనేటర్ ఎరిక్ ష్మిట్ ఆరోపించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఫస్ట్ విధానాలకు, అమెరికాలో వలసదారులపై కఠిన చర్యలకు అనుగుణంగా అతడు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా చిలూకూరు బాలాజీ ఆలయంపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇది వీసా కార్టెల్ గుడి అంటూ రెచ్చిపోయారు. హెచ్-1బీ వీసాల మాటున అమెరికన్ల ఉద్యోగాలను కొల్లగొడుతున్నారని భారతీయులపై ఆ దేశ నాయకుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రపంచవ్యాప్తంగా వీసా మాఫియా నడుస్తోందని, భారతీయులకు హైదరాబాద్‌లో వీసాల కోసం ఓ గుడి ఉందని చిలుకూరు బాలాజీ ఆలయంపై మిస్సోరీ సెనేటర్ ఎరిక్ ష్మిట్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. భారతీయులపై ముఖ్యంగా తెలుగువాళ్లపై తన అక్కసు వెళ్లగక్కారు. ఉపాధి ఆధారిత వీసా వ్యవస్థపై ఆరోపణలు చేసిన ఆయన..స్థానిక వేతన వ్యవస్థలను ఒత్తిడికి గురిచేస్తోందని దుయ్యబట్టారు. అంతర్జాతీయ మాఫియాను సృష్టిస్తోందని, అమెరికన్ల ఉద్యోగాలను హరిస్తోందని ఆరోపించారు. ఓపీటీలు అమెరికన్లను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఈ మేరకు ఎరిక్ స్మిత్ సోషల్ మీడియాలో వరుస పోస్టులు పెట్టారు. "ఈ వీసా మాఫియాకు ఒక వీసాల ఆలయం ఉంది. వేలాది మంది ఈ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటారు.. అమెరికా వర్క్ వీసాలు, పాస్‌పోర్టులకు ఆశీర్వాదం తీసుకుంటారు" అని ష్మిట్ ఆరోపిస్తూ చిలుకూరు ఆలయం ఫోటోను ఎక్స్ (ట్విట్టర్)లో ఆయన షేర్ చేశారు. ఇదే వీసాల ఆలయం.. భారతీయులతోపాటు వీసా మాఫియా అమెరికా వీసాల కోసం ఇక్కడ ప్రత్యేకంగా పూజలు చేస్తుంటారని విమర్శించారు. ప్రస్తుతం బిలియన్ల డాలర్లు ఏఐ శిక్షణ కోసం భారత్‌కు వెళ్తోందని, దీనికి అమెరికా రాయితీలు అందిస్తోందని అతడు మండిపడ్డారు.

ఇదే సమయంలో భారతీయ విద్యార్థులపై మిస్సోరి సెనేటర్ తన అక్కసు వెళ్లగక్కారు. విదేశీ విద్యార్థుల్లో సగం మంది భారతీయులేనని, వారు పన్ను చెల్లింపుదారుల సొమ్ముతో రాయితీపై వర్క్ పర్మిట్లను పొందుతున్నారని ఆయన ఆరోపించారు. ఉన్నత విద్య పూర్తిచేసిన తర్వాత హెచ్1బీ వీసాలు అనంతరం గ్రీన్‌కార్డులు పొందుతారు. తక్కువ వేతనాలకు పనిచేసే వీళ్ల కారణంగా అప్పులతో ఇబ్బందులుపడే అమెరికా గ్రాడ్యుయేట్లు పోటీ పడాల్సి వస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు, పంచుకుంటారని విమర్శించారు.

# ఇన్‌స్టాగ్రామ్ ప్రేమ: 'నువ్వు నా రాహుల్ కాదు..' పెళ్లి పీటలపై వధువు హైడ్రామా

**ఉత్తరప్రదేశ్:** ఆన్‌లైన్ పరిచయాలు ఒక్కోసారి పెను ప్రమాదాలకు దారి తీస్తాయని ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ ఘటన నిరూపించింది. ఇన్‌స్టాగ్రా మ్‌లో పరిచయమైన దేవేంద్ర సింగ్ అనే యువకుడిని పెళ్లాడేందుకు సిద్ధమైన ఒక వధువు మండపంలో అతడిని చూసి షాక్ ఇచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో తాను ప్రేమించిన రాహుల్ ఇతడు కాదని ఆమె పెళ్లికి నో చెప్పటంతో మండపంలో ఘర్షణ చెలరేగింది. వధువు తరపు వారి దాడిలో వరుడు గాయపడగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకప్పుడు పెళ్లంటే అటు ఏడు తరాలు.. ఇటు ఏడు తరాలు చూసేవారు. పెళ్లి చూపులు అనే తంతును ఏర్పాటు చేసి.. ఒకర్నొకరు చూసుకొని.. అబ్బాయికి, అమ్మాయి అభిరుచులు నచ్చి 'ఓకే' అనుకుంటేనే పెళ్లిళ్లు చేసేవారు. కానీ కాలం మారింది. ప్రస్తుతం అంతా ఆన్‌లైన్‌మయం అయిపోయింది.




ఆన్‌లైన్‌లోనే పరిచయాలు పెంచుకొని.. పెళ్లిళ్లకు యువత సిద్ధమవుతోంది. అయితే ఇలా సోషల్ మీడియా వేదికగా జరిగే పరిచయాలు ఒక్కోసారి ఊహించని మలుపులు తిరుగుతుంటాయి. సినిమాను మించిన డ్రామాలు చోటు చేసుకుంటాయి. అటువంటి ఘటనే ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో చోటుచేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌తో మొదలైన ప్రేమ పెళ్లి మండపం వరకు చేరినప్పటికీ.. చివరకు అది రక్తపాతంతో ముగిసింది. వధువు తన ముందు ఉన్న వరుడిని చూసి తాను ప్రేమించిన వ్యక్తి కాదని రిజెక్ట్ చేయంటతో ఇరు కుటుంబాల మధ్య చిన్న పాటి యుద్ధమే జరిగింది. ఈ దాడిలో వరుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యాడు.

పోలీసుల కథనం ప్రకారం.. దేవేంద్ర సింగ్ పరిమార్ అనే యువకుడికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఒక యువతితో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారి ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. మే 12న వివాహం నిశ్చయమైంది. వరుడి తరపు వారు పెళ్లి ఊరేగింపుతో వధువు ఇంటికి చేరుకున్నారు. అయితే.. తీరా పెళ్లి వేడుక మొదలయ్యే సమయంలో వధువు వరుడిని చూసి ఒక్కసారిగా షాక్‌కు గురైంది. వరుడి వేషంలో ఉన్న వ్యక్తి తాను ఇన్‌స్టాగ్రామ్‌లో చూసిన వ్యక్తి కాదని.. తనతో మాట్లాడిన వ్యక్తి పేరు రాహుల్ అని ఆమె చెప్పింది.

# తమిళనాడు ఎన్నికల్లో ఓటేసిన విదేశీయులు.. ఏడుగురు లంకేయులు సహా 25 మంది అరెస్ట్

**తమిళనాడు :** ఇటీవల ముగిసిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు విదేశీయులు ఓటేసిన విషయం బయటపడింది. వీరంతా పలు నియోజకవర్గాల్లో తప్పుడు గుర్తింపు పత్రాలతో ఓటేసినట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో విదేశాలకు వెళ్లిపోతున్న 25 మందిని ఎయిర్‌పోర్టుల్లో అరెస్ట్ చేశారు. ఇంకా ఇలాంటి వారు మరికొందరు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఇది ఎన్నికల ఫలితంపై ప్రభావం చూపిందా? అంటే స్పందించడానికి పోలీస్ అదికారి ఒకరు నిరాకరించారు. ఇటీవల జరిగిన తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో పలువురు విదేశీయులు చట్టవిరుద్ధంగా ఓట్లేసిన విషయం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి దాదాపు 25 మందిని తమిళనాడు పోలీసులు అరెస్టు చేశారు. వీరంతా భారత సంతతికి చెందిన వారైనప్పటికీ.. శ్రీలంక,



కెనడా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో నివసిస్తూ.. ఆయా దేశాల పౌరసత్వం పొందారని పోలీసులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఏడుగురు శ్రీలంక పౌరులు ఉన్నారు. అయినప్పటికీ వీరంతా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసినట్టు గుర్తించామని చెప్పారు. విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న వీరిని చెన్నై, మదురై ఎయిర్‌పోర్టుల్లో బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్, తమిళనాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనుమానితులు ఓటేసినట్టు వారి ఎడమచేతి చూపుడు వేలికి ఉన్న సిరా గుర్తు ఆధారంగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. చెన్నై జిల్లాలోని పట్టుకోట్టై, పెరంబూర్, కేకే నగర్ సహా పలు శాసనసభ నియోజకవర్గాలలో విదేశీయులు ఓటు వేసినట్లు విచారణలో తేలిందని అన్నారు. ఇలాంటి వారు ఇంకా ఎంతమంది ఉన్నారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. మిగతా వారికోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు. నిందితులపై భారత న్యాయ సంహిత 2023, ప్రజాప్రతినిధ్య చట్టం 1950లోని తదితర సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. "మేము రహస్య విచారణ జరిపి, అధికారులను అప్రమత్తం చేయడంతో విమానాలు ఎక్కడానికి సిద్ధమవుతున్న 25 నుంచి 30 మందిని అదుపులోకి తీసుకున్నారు" అని ఒక సీనియర్ అధికారి తెలిపారు. 2015లో బ్రిటిష్ పాస్‌పోర్ట్ పొందిన భారత సంతతికి చెందిన వచ్చాయి.

# మూడేళ్లకొకసారి వచ్చే 'అధిక మాసం'- ఈసారి జ్యేష్ఠంలో- మరి శుభకార్యాలు చేసుకోవచ్చా?





తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అధిక మాసం వస్తుంది. 2023 వ సంవత్సరంలో శ్రావణ మాసం అధిక మాసంగా వచ్చింది. తిరిగి 2026 లో జ్యేష్ఠ మాసం అధిక మాసంగా రానుంది.

**అధిక మాసం అంటే?**
ఒకే సంవత్సరంలో ఒకే పేరున్న మాసం రెండు సార్లు వస్తే మొదటిదాన్ని అధికం అని, రెండవదాన్ని నిజమాసమని, శుద్ధం అని అంటారు. శుభకార్యాలు నిషిద్ధమైన ఈ అధిక మాసంలో ఏమేమి చేయవచ్చు? ఏవి చేయకూడదు అనే అంశాలు ఋషులు చక్కగా వివరించి ఉన్నారు. ఈ సందర్భంగా అసలు అధిక మాసం ఎలా ఏర్పడుతుందో చూద్దాం.

**అధిక మాసం ఎలా ఏర్పడుతుంది?**
ఈ ఏడాది మే 17, ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం కానుంది. "అసంక్రాంతి మాసో అధికమాసః" అని సనాతన ధర్మశాస్త్రంలో వివరించి ఉంది. అంటే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రయాణించడాన్ని సంక్రమణం లేదా సంక్రాతి అంటారు. ఏ మాసంలో అయితే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రవేశించడో ఆ మాసాన్ని అధిక మాసమని అంటారు.

**శాస్త్రీయ కోణం**
శాస్త్రీయ కోణం నుంచి చూస్తే చాంద్రమానం ప్రకారం చూస్తే ఒక సంవత్సరానికి 354 రోజులు మాత్రమే ఉంటాయి. అదే సౌరమానం ప్రకారం 365 రోజులు ఉంటాయి. ఈ రెండింటి మధ్య వచ్చే 11 రోజుల తేడాను సరిచేయడానికి ప్రతి 33 నెలలకు ఒకసారి అధిక మాసం వస్తుంది. అంటే ఏడాదికి 11 రోజుల చొప్పున మూడు సంవత్సరాలకు సుమారుగా 30 రోజుల పైనే అవుతుంది. ఈ కాలాన్ని అధిక మాసంగా పరిగణించాలని శాస్త్రం చెబుతోంది.

**ఏ నెల అధిక మాసం అవుతుంది?**
ఏ నెలలో సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి ప్రవేశించడో అంటే సూర్య సంక్రమణం జరగదో, నెల 'అధిక మాసం' అవుతుంది.

**పురుషోత్తమ మాసం**
అధిక మాసాన్ని పురుషోత్తమ మాసమని కూడా అంటారు. ఈ మాసానికి అధిపతి శ్రీమహావిష్ణువు.

**అధిక మాసం ఎప్పుడు వస్తుంది?**
సాధారణంగా చైత్రమాసం నుంచి ఆశ్వయుజ మాసం మధ్యలో అధిక మాసం వస్తుంది

**2026లో అధిక మాసం ఎప్పుడు?**
2026 సంవత్సరంలో, మే 17, ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది జ్యేష్ఠ మాసం రెండు సార్లు వస్తుంది. జూన్ 16 నుంచి నిజ జ్యేష్ఠ మాసం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా అధిక మాసంలో ఎలాంటి పుణ్యకార్యాలు చేయవచ్చు? ఎలాంటి కార్యాలు నిషిద్ధం? అనే విషయాలు తెలుసుకుందాం.

**ఋగ్వేద వాక్కు**
శ్రౌత స్మార్తాది కర్మలన్నీ నిజమాసం అంటే శుద్ధ మాసంలోనే ఆచరించాలని ఋగ్వేదంలో వివరించి ఉంది. ఈ కర్మలు అధిక మాసంలో ఆచరిస్తే నిష్ఫలం అవుతాయని ఋషి వాక్కు. దేవకార్యాలు నిజమాసంలో, పితృ కార్యాలు అధిక నిజ రెండు మాసాల్లో ఆచరించవచ్చు.

**అధిక మాసంలో శుభకార్యాలు చేసుకోవచ్చా?**
అధిక మాసంలో శుభకార్యాలు నిషిద్ధమైనప్పటికీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, నవగ్రహ హోమాలు, శాంతి పూజలు నిరభ్యంతరంగా చేసుకోవచ్చు.

**అధికస్య అధికం ఫలం**
అధిక మాసంలో లౌకికమైన శుభకార్యాలు నిషిద్ధమైనప్పటికీ జపతపాలకు, అనుష్టానానికి ఇంతకు మించిన శుభ సమయం మరొకటి ఉండదు. ఈ మాసంలో చేసే జపతపాలకు, అనుష్టానానికి వెయ్యిరెట్లు అధిక ఫలం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే అధికస్య అధికం ఫలం అంటారు.


అధిక మాసంలో ఎంత ఎక్కువగా జపతపాలు, అనుష్టానాలు చేస్తే అంత ఎక్కువ ఫలితం లభిస్తుందని అర్థం. ఈ మాసంలో చేసే ఏ పుణ్యకార్యమైన విశమైనప్పటికీ జపతపాలకు, అనుష్టానానికి ఇంతకు మించిన శుభ సమయం మరొకటి ఉండదు. ఈ మాసంలో చేసే జపతపాలకు, అనుష్టానానికి వెయ్యిరెట్లు అధిక ఫలం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే అధికస్య అధికం ఫలం అంటారు. ేషమైన ఫలాన్ని ఇస్తుంది.

**శ్రాద్ధకర్మలు నిర్వహించవచ్చా?**
జ్యేష్ఠ మాసంలో గతించిన పెద్దలకు శ్రాద్ధ కర్మలు నిర్వహించే విషయంలో శాస్త్రం కొన్ని నియమాలు సూచించింది. అధిక మాసంలో పిండ రహితంగా, శుద్ధ మాసంలో పిండ సహితంగా శ్రాద్ధ కర్మలు ఆచరించాలని శాస్త్రం చెబుతోంది. అంతేకాదు ఈ మాసమంతా విరామం లేకుండా ఒక దీపాన్ని వెలిగించి ఉంచడం వలన పితృదేవతలకు సద్గతులు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి.

**దానధర్మాలకు శ్రేష్టం అధిక మాసం**
అధిక మాసం దానధర్మాలకు శ్రేష్టమైన మాసమని పెద్దలు అంటారు. ఈ మాసంలో ఫల దానం అంటే పళ్లు దానం చేసినా, పిండి వంటలు పంచి పెట్టినా అధిక ఫలం లభిస్తుందట! ముఖ్యంగా ఈ దానాలు జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి, పౌర్ణమి, బహుళ అష్టమి, నవమి, ద్వాదశి, చతుర్దశి, అమావాస్య వంటి రోజుల్లో చేయడం వలన అనంతమైన పుణ్యం లభిస్తుందని శాస్త్రంలో వివరించి ఉంది. ఈ రోజుల్లో దానాలు చేయడం వలన సుఖశాంతులు, సౌభాగ్యాలు కలుగుతాయని విశ్వాసం. రానున్న అధిక జ్యేష్ఠ మాసంలో మనం కూడా జపతపాలు, దానధర్మాలు, దైవారాధనలు చేద్దాం. సకల శుభాలు పొందుదాం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# హరిద్ర గణపతి పూజ ఇలా చేస్తే- శుభ ఫలితాలు, సంతాన సౌభాగ్యం కలగడం తథ్యం!

జ్యోతిష శాస్త్రం ప్రకారం నవగ్రహాల్లో గురు గ్రహాన్ని శుభ గ్రహంగా భావిస్తారు. ఒక్క గురువు అనుకూలంగా ఉంటే చాలు మిగిలిన అన్ని గ్రహాలు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ శుభ ఫలితాలు పొందవచ్చు. కానీ గురు గ్రహం అనుకూలత లేకుండా మిగిలిన ఎన్ని గ్రహాలు అనుకూలంగా ఉన్నా లాభం లేదు. గురు గ్రహ అనుకూలత కోసం గురువును ఆరాధించడంతో పాటు కొన్ని ప్రత్యేక పరిహారాలు పాటించడం వల్ల శుభ ఫలితాలు పొందవచ్చునని జ్యోతిష శాస్త్ర పండితులు చెబుతున్నారు. ఆ పరిహారాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.



**హరిద్ర గణపతి**
పసుపు రంగు గురు గ్రహానికి ప్రతీక. హరిద్ర అంటే పసుపు అని అర్థం. హరిద్ర గణపతి అంటే పసుపు కొమ్ము గణపతి అని అర్థం. స్వచ్ఛమైన పసుపు కొమ్ము మీద గణపతి ఆకారాన్ని చెక్కి ఆ గణపతిని పూజించిన గురు గ్రహ అనుగ్రహం కలుగుతాయి. జాతక చక్రంలో గురువు అనుకూలంగా లేని వారు పసుపు కొమ్ము గణపతిని పూజిస్తే వ్యతిరేక ఫలితాల నుంచి విముక్తి కలుగుతుంది.

**హరిద్ర గణపతి పూజ ఎలా చేయాలి?**
పూజామందిరంలో ఎరుపు లేదా పసుపు రంగు వస్త్రం పరిచి దానిపై పసుపుకొమ్ము గణపతిని ప్రతిష్ఠించాలి. పసుపు కొమ్ము గణపతికి దూపదీప నైవేద్యాలు సమర్పించి మనసులో ఉన్న కోరికను చెప్పుకోవాలి. "ఓం హరిద్ర గణపతాయనమః" అనే మంత్రాన్ని ప్రతిరోజు 108 సార్లు జపించాలి. గురు గ్రహ కారకత్వాల్లో సంతాన కారకత్వం ప్రధానమైనది. సంతాన సమస్యలు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించడం మంచిది. ఈ పసుపు గణపతిని పూజించడం వెనుక ఒక కథ ఉంది.

**పసుపు కొమ్ము ఇలా పుట్టింది!**
త్రిపురాసురులనే ముగ్గురు రాక్షసుల లోకకంటకులై ప్రజలను పీడిస్తుండేవారు. చివరకు శివుని చేతిలో వారు ఓడిపోయిన, వారు ముగ్గురు ఏకకాలంలో మరణించేలా వరం ఇవ్వాలని శివుని కోరుకుంటారు. వారి కోరిక ప్రకారం వారిని ఒకే కాలంలో సంహరించే ప్రయత్నంలో నందీశ్వరుడు త్రి శృంగములు కలిగినవాడు కావున ముగ్గురిని తన శృంగముల్లో ఒకే కాలమందు పైకెత్తగా శివుడు తన త్రిశూలంతో వారి ముగ్గురిని ఏక కాలంలో సంహరిస్తాడు. ఈ సందర్భంగా జరిగిన ఒక చిన్న అపశ్రుతి వల్ల నంది మధ్య శృంగం త్రిశూల ఉదృతికి నేల రాలింది. పరమేశ్వరుని వరం వల్ల నేలరాలిన ఆ 'పశువు కొమ్ము', పసుపు కొమ్ముగా మారి తొలి పూజలందుకొనే విఘ్నేశ్వరుని మూర్తి రూపంగా హరిద్ర మూర్తిగా పూజలందుకుంటోంది.

అందుకే మనం ఏ పూజ చేసినా, ఏ వ్రతం చేసినా, ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా ఆరంభంలో పసుపు గణపతిని చేసి పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.

శుభానికి ప్రతీక పసుపు కొమ్ము గణపతి
గురుగ్రహం పసుపు వర్ణానికి అధిపతి. పసుపు కొమ్ము గణపతి శుభానికి ప్రతీక కావడం వల్ల మనం ఆరంభించే అర్చనాది కార్యక్రమాలు, ఆధ్యాత్మిక క్రతువులు శుభారంభాన్ని, మోక్ష కారకాన్ని కలుగజేస్తాయి. జ్యోతిష శాస్త్రంలో గురువు జ్ఞాన కారకుడు, సంతాన కారకుడు, గృహ సౌఖ్యం, ఆచారాలు మొదలైన వాటికి సంబంధించిన ఇబ్బందులు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించడం మంచిది.

**గురువు అంటే?**
గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించేవాడని పురాణాలు చెబుతున్నాయి. జీవితంలో ఎదగడానికి, నిర్దేశించుకున్న ఆశయాలను నెరవేర్చుకోవడానికి అవసరమైన మార్గాన్ని సూచించి, ఆ దిశగా నడిపించేది గురువే. అలాంటి గురువు అనుగ్రహం కోసం దేవతల గురువైన 'బృహస్పతి'ని ప్రార్థిస్తుంటాం.

**వ్యాధుల నుంచి రక్షించే గురు గ్రహం**
గురు గ్రహం ఒక రాశి నుంచి బయలుదేరి తిరిగి అదే రాశికి చేరుకోవడానికి 'పుష్కర కాలం' పడుతుంది. మేధోపరమైన ఉన్నత లక్షణాలను ప్రసాదించే గురువు, కొన్ని రకాల వ్యాధుల బారిన పడటానికి కారకుడు అవుతుంటాడు. జాతకంలో గురువు స్థానం సరిగ్గా లేనప్పుడు కాలేయ సంబంధమైన వ్యాధులు సంక్రమిస్తుంటాయి. ఇక పైకి తెలియకుండా లోలోపల విస్తరించే షుగర్, కేన్సర్ వంటి వ్యాధులు కూడా గురువు అనుగ్రహం లేకపోవడం వల్లనే కలుగుతాయి. ఇలాంటి వారు పసుపుకొమ్ము గణపతిని పూజించడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఈ గురువులు పూజనీయులు**
జాతకరీత్యా గురు గ్రహం అనుకూలంగా లేనప్పుడు కలిగే దుష్ఫలితాల బారి నుంచి ఉపశమనం కోసం దత్తాత్రేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, శిరిడీ సాయిబాబా, రామకృష్ణ పరమహంస వంటి గురువులను పూజించడం వల్ల బృహస్పతి అనుగ్రహాన్ని పరిపూర్ణంగా పొందవచ్చు.

**శివస్వరూపం**
సాక్షాత్తు పరమేశ్వరుని స్వరూపంగా భావించే

# కియా తన కియా కారెన్స్ క్లావిస్ కోసం ఫైనాన్సింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ కియా భారత్?లో తన 'మేడ్-ఇన్-ఇండియా' ఎలక్ట్రిక్ కారు 'కియా కారెన్స్ క్లావిస్ జుఎ' కోసం 'ధీఫ్వతీఎ-ఘం-ఘ-ావతీజఅఎవ' (ధీఘ్ఘూ) ఫైనాన్సింగ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. జుఎ యాజమాన్యాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా కస్టమర్లకు ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు కంపెనీ తెలిపింది
ఈ ప్రోగ్రాం వల్ల లాభం ఏంటి?: జుఎ ధరలో బ్యాటరీ అత్యంత ఖరీదైన భాగం. అయితే ఈ ప్రోగ్రాం ద్వారా, బ్యాటరీ ధరను చెల్లించకుండానే వాహనాన్ని కొనుగోలు చేయొచ్చు. దీనివల్ల వాహనం ప్రారంభ ధర తగ్గుతుంది. అయితే ఆ తర్వాత కిలోమీటర్? చొప్పున నగదు చెల్లించాల్సి ఉంటుంది.కొనడం ఇంకా సులభం': ఈ ధీఘ్ఘూ ప్రోగ్రామ్ ప్రారంభంపై కియా ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్ సన్‌హాక్ పార్క్ మాట్లాడారు. "కియా ఇండియాలో సస్టైనబిలిటీ అంటే కేవలం ఎలక్ట్రిక్ కార్లు తేవడం మాత్రమే కాదు.. కస్టమర్లకు జుఎ వాడకాన్ని ఈజీగా, ప్రాక్టికల్‌గా మార్చే పూర్తి ఎకోసిస్టమ్‌ను తయారు చేయడం" అని ఆయన అన్నారు.ఈ క్రమంలో "బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ మోడల్ ఆ దిశగా వేసిన కీలక అడుగు. దీంతో తక్కువ ప్రారంభ ఖర్చుతో, ఎక్కువ ఆర్థిక వెసులుబాటుతో కస్టమర్లు అడ్వాన్స్‌డ్ జుఎ టెక్నాలజీని వాడుకోవచ్చు" అని పార్క్ తెలిపారు.ఆయన ఇంకా మాట్లాడుతూ.. "మా




మొదటి మేడ్-ఇన్-ఇండియా ఎలక్ట్రిక్ వాహనం కియా కారెన్స్ క్లావిస్ జుఎతో మొదలుపెట్టి, భారత్‌లో ఒక స్మార్ట్, సస్టైనబుల్ మొబిలిటీని తీసుకురావాలన్న మా విస్తృత లక్ష్యానికి ఈ పథకం తొలి అడుగు" అని జోడించారు.కియా కారెన్స్ క్లావిస్ జుఎ ధీఘ్ఘూ ఫైనాన్స్ ప్రోగ్రాం: కియా ఇండియా ఫ్లెక్సిబుల్ డ్యూయల్-లోన్ ఆప్షన్‌తో ద్వారా జుఎ యాజమాన్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ధీఘ్ఘూ ఫైనాన్స్ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తోంది. విశేషమేంటంటే, ఈ పథకానికి దేశంలోని ప్రముఖ ఫైనాన్సర్లు మద్దతు ఇస్తున్నారు.ఈ కొత్త డ్యూయల్-లోన్ ఫైనాన్సింగ్ స్ట్రక్చర్ కింద ఛాసిస్, బ్యాటరీ కోసం వేర్వేరు లోన్ అకౌంట్లు ఉంటాయి. ఇది జుఎ యాజమాన్యంలో మరింత పారదర్శకత, సౌలభ్యాన్ని అందిస్తుంది.నివేదికల ప్రకారం, ఈ ప్రోగ్రామ్ ఒక ఫైనాన్సింగ్ ప్లాన్‌ను అందిస్తుంది. దీనిలో కియా కారెన్స్ క్లావిస్ జుఎ ఓనర్‌షిప్ కేవలం రూ. 51,520 నుంచి ప్రారంభమవుతుంది. దీనికి అదనంగా, కిలోమీటరుకు రూ. 3.3 చొప్పున ట్రాన్స్‌పరెంట్ బ్యాటరీ రీపేమెంట్ ప్లాన్ కూడా ఉంటుంది. ఇది కియా కారెన్స్ క్లావిస్ జుఎ ఓనర్‌షిప్ అనుభవాన్ని అవాంతరాలు లేనిదిగా, పూర్తిగా కస్టమర్-కేంద్రీకృతంగా మారుస్తుంది.

# టీనేజ్ అమ్మాయిలకు - పేరెంట్స్ ఈ విషయాలు అర్థమయ్యేలా చెప్పాలట!

టీనేజీలోకి అడుగుపెట్టేటప్పుడు అమ్మాయిల్లోనే కాదు, అమ్మల్లోనూ ఆందోళన మొదలవుతుంది. వాళ్లకి ఏది ఎంత వరకూ చెప్పాలి? ఏది చెప్పకూడదు? ఇలా ఎన్నో సందేహాలు, అపోహలు ఉంటాయి. చిన్నారులు బాల్యం నుంచి యవ్వనంలోకి అడుగుపెడుతున్న ఈ దశ ఎంతో కీలకం అంటున్నారు నిపుణులు. ఇప్పుడు ఏర్పరచుకునే అలవాట్లు, జీవనశైలి సూత్రాలే వాళ్ల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది అని చెబుతున్నారు. అందుకు పేరెంట్స్ ఈ సూత్రాలు పాటించాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!భావోద్వేగాలపరంగా : టీనేజ్?లోనే భావోద్వేగాల పరిణతి వస్తుందట. ప్రతిదీ ఈ దశలోనే నేర్చుకుంటారట. ఇలాంటప్పుడు విమర్శిస్తూ, కఠినంగా వ్యవహరిస్తే కుటుంబంతోనూ, తోటి పిల్లలతోనూ వాళ్లు ఎమోషనల్?గా దూరమవుతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తద్వారా తమ సమస్యలను చెప్పడానికి భయపడతారని అంటున్నారు. కాబట్టి, తప్పు సరిచేసే ముందు వాళ్ల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పేరెంట్స్?దే అని చెబుతున్నారు. టీనేజీ పిల్లలను కుటుంబ సభ్యులను, టీచర్లు మరింతగా అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు. అపోహలు తొలగిస్తేనే : రుతుక్రమం... శారీరకంగా, మానసికంగా అమ్మాయిల్లో చాలా మార్పులే వస్తాయి. కాబట్టి, వాటి గురించి పీరియడ్స్ మొదలవ్వక ముందే పిల్లలకు అర్థమయ్యేలా లాజికల్?గా, మనసు నొప్పించకుండా చెప్పాలంటున్నారు నిపుణులు. అప్పుడే, మనసులో ఉన్న భయాలూ, అపోహలూ తొలగిపోయి, తనలో వస్తోన్న మార్పులను అర్థం చేసుకుంటారని చెబుతున్నారు.పాలకూరతో అందమైన చర్మం, పొడవైన జుట్టు? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!శుభ్రతా ముఖ్యమే : ఇక పీరియడ్స్ మొదలయ్యాక మరో కొత్త సవాలు ఎదురైవుతాయి. ముఖ్యంగా, పరిశుభ్రత, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉండాలంటే, ప్రతి 4-6 గంటలకు ఒకసారి ప్యాడ్ మార్చుకునేలా చూడాలంటున్నారు నిపుణులు. మెన్?స్ట్రువల్



కప్స్ వంటివి వాడుతుంటే వాటిని శుభ్రపరచడం, స్టెరిలైజ్ చేయడం వంటివి నేర్పించాలని చెబుతున్నారు. క్రమం తప్పకుండా స్నానం, దుస్తులు, లోదుస్తులు వంటివి మార్చుకోవడం అలవాటు చేయాలని సూచిస్తున్నారుఎదుగుదలకు తగినట్లుగా : ఎదిగే వయసులో అమ్మాయిలకు పోషకాహారం తప్పనిసరంటున్నారు నిపుణులు. ఎంత బిజీగా ఉన్నా సరే, మంచి ఆహారం అందించడం మాత్రం మర్చిపోవద్దని చెబుతున్నారు. అధిక ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, లో-ఫ్యాట్, లో-కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారం ఇవ్వాలని పేర్కొంటున్నారు. దీని గురించి ఒకరోజు ముందుగానే ప్రణాళిక వేసుకుంటే వాటి తయారీ సులభమవుతుందని వివరిస్తున్నారు.
నీళ్లు తాగుతున్నారా? : ఆహారం ఒక్కటే కాదు, సరైన మోతాదులో నీళ్లు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమంటున్నారు నిపుణులు. క్లాస్, చదువుల్లో పడి స్కూల్లో నీళ్లు తాగడం మర్చిపోతారని చెబుతున్నారు. కాబట్టి, మీ పాప రోజుకి కనీసం 12 గ్లాసుల నీళ్లు తాగేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే, చక్కెర లేని పండ్ల రసాలూ మంచివేని సలహా ఇస్తున్నారు. ఈ క్రమంలో కాఫీ, టీ, కార్బొనేటెడ్ డ్రింక్?లు, కృత్రిమ తీపి కలిగిన పానీయాలకూ దూరంగా ఉంచాలని తెలియజేస్తున్నారు.హార్మోన్లలో మార్పులు : టీనేజ్?లో అమ్మాయిల్ని ఇబ్బంది పెట్టే మరో సమస్య మొటిమలు ఒకటి. ఇవే వారిలో ఆత్మన్యూనతకూ దారితీస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి, ఇందుకు కారణం హార్మోనుల్లో మార్పులే అని పిల్లలకు అర్థమయ్యేలా చెబుతూనే వాటి గురించి జాగ్రత్తలూ చెప్పాలంటున్నారు. వాటిని గిల్లడం, వత్తడం లాంటివి చేయనీయకూడదని సూచిస్తున్నారు.వ్యాయామంతో : సిగ్గు, బిడియం లాంటి వల్ల టీనేజ్ అమ్మాయిలను ఆటలకు దూరం చేస్తున్నాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. కాబట్టి, ఆ ఫీలింగ్స్?ను పోగొట్టి వాళ్లు బయటకు వచ్చేలా ప్రోత్సహించాలంటున్నారు నిపుణులు. స్విమ్మింగ్, బాస్కెట్?బాల్, వాకింగ్, రన్నింగ్ ఇలా ఏదో ఒకదాన్లో భాగమయ్యేలా చూడాలని చెబుతున్నారు. వ్యాయామం అలవాటు చేయడం వల్ల భవిష్యత్తులో పిల్లలకు జీవనశైలి వ్యాధులు రాకుండా ఉంటాయని పేర్కొంటున్నారు.

# వన్డే ప్రపంచకప్ ఆడాలని ఉంది.. కానీ, సెలెక్టర్లు ఏమంటారో..!

ఐపీఎల్‌లో తొమ్మిదో శతకంతో చెలరేగిన విరాట్ కోహ్లీ ఆట చూస్తుంటే మరో రెండేళ్లు అతడికి తిరుగులేదని అనిపిస్తోంది. వరసగా రెండు గోల్డెన్ డకౌట్‌ల నుంచి తేరుకొని సెంచరీతో విరుచుకుపడిన కోహ్లీ వన్డే వరల్డ్ కప్‌లో ఇలానే ఆడితే చూసి తరించాలని అభిమానులు అనుకుంటున్నారు. విరాట్ సైతం ప్రపంచకప్ ఆడాలనే ఉద్దేశంతోనే ఉన్నట్టుగా తెలుస్తోంది. ఆర్సీబీ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. 'దేశం తరఫున వరల్డ్‌కప్ ఆడడం కంటే గొప్ప విషయం ఏముంటుంది' అని కోహ్లీ నవ్వుతూ బదులిచ్చాడు.



అంతర్జాతీయ క్రికెట్‌లో టన్నుల కొద్దీ పరుగులు.. వన్డేల్లో శతకాల ఫిఫ్టీతో రికార్డులు నెలకొల్పిన విరాట్ కోహ్లీ తదుపరి లక్ష్యం? ఏంటో తెలుసా.. వన్డే ప్రపంచ కప్. ఐపీఎల్ పద్దెనిమిదో సీజన్‌తో ఆర్సీబీ కలను సాకారం చేసిన విరాట్ వచ్చే ఏడాది ప్రపంచకప్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. ఆస్ట్రేలియా పర్యటన, ఆపై స్వదేశంలో దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో శతకాలతో రెచ్చిపోయిన అతడు.. దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలోనూ దంచేశాడు. ఇప్పుడు ఐపీఎల్ 19లోనూ కుర్రాడిలా రెచ్చిపోతున్నాడు. అతడి ఫామ్ చూస్తుంటే వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ కప్ ఆడేలా ఉన్నాడు? అని అందరూ అనుకుంటున్నారు. ఇదే విషయంపై ఆర్సీబీ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. నాకు ప్రపంచకప్ ఆడాలనే ఉంది అని మనసులోని మాట చెప్పేశాడు. 'మైదానంలోకి దిగాక జట్టులో ఉత్సాహం నింపడం, విజయంలో భాగమవ్వడం మీదే నా దృష్టంతా ఉంటుంది. నన్ను నేను నిరూపించుకోవాలని ఆడను. నేను ఇప్పుడు ఆ పరిస్థితిలో లేను కూడా. ఎందుకంటే మ్యాచ్ సన్నద్ధత పట్ల, మైదానంలోకి దిగాక ఎలా ఆడాలి? అనే విషయాల పట్ల నేను నిజాయతీగా ఉంటాను. అందుకని తల కిందకు వంచి.. నెట్స్‌లో కష్టపడతాను. నా క్రికెట్ కెరీర్‌లో అన్నీ ఇచ్చినందుకు ఆ దేవుడికి కృతజ్ఞతలు. నాకు అవకాశం వచ్చినందుకు ఎంతో గర్వపడతాను. ఇక ఆట విషయానికొస్తే.. వన్డేల్లో 40 ఓవర్ల పాటు బౌండరీ నుంచి అవతలి బౌండరీ వరకూ పరిగెత్తమని చెప్పినా.. నేను పరుగెడుతాను. యాభై ఓవర్లకు తగ్గట్టుగా నేను సన్నద్ధమవుతా. నేను ఎదుర్కొనే ప్రతి బంతిని ఇదే నా కెరీర్లో చివరి బంతి అనుకుంటూ బ్యాటింగ్ కొనసాగిస్తా. అంతేనా.. వికెట్ల మధ్యలో చకచకా పరుగుతీస్తా. జట్టుకు అవసరమైన ప్రతిదీ చేసేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధమే. విజయ్ హజారే ట్రోఫీలో గొప్పగా ఆడాను. వరల్డ్‌కప్ గురించి అడిగితే.. నాకూ ఆడాలనే ఉంది. కానీ, అది నా ఒక్కడి నిర్ణయం సరిపోదు. జట్టుకు కూడా నా అవసరం ఉందని సెలెక్టర్లు అనుకోవాలి. అప్పుడే వరల్డ్‌కప్ ఆడగలను' అని విరాట్ పేర్కొన్నాడు.

రెండేళ్ల క్రితం టీ20, టెస్టులకు వీడ్కోలు పలికిన విరాట్.. ప్రస్తుతం అంతర్జాతీయంగా వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. 2011లో ధోనీ సారథ్యంలో వరల్డ్‌కప్ గెలిచిన జట్టులో సభ్యుడైన విరాట్.. ఇటీవల రోహిత్ శర్మ కెప్టెన్సీలో ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలోనూ కీలకమయ్యాడు. అదే ఉత్సాహంతో 2027 వన్డే ప్రపంచకప్ ఆడి దేశానికి మరో ఐసీసీ ట్రోఫీ కట్టబెట్టాలని అతడు ఆశపడుతున్నాడు. అయితే.. మన సెలెక్టర్లు ఏం చేస్తారో చూడాలి.

# తిలక్ వర్మపై అర్షదీప్ కామెంట్.. పంజాబ్ బౌలర్‌పై ఆన్‌లైన్‌లో విమర్శలు



క్రికెటర్ అర్షదీప్ పై ఆన్‌లైన్‌లో విమర్శలు వస్తున్నాయి. ముంబై బ్యాటర్ తిలక్ వర్మపై పంజాబ్ బౌలర్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. హోటల్‌లో జరిగిన ఈ ఘటనకు చెందిన వీడియో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఉంది. అటుగా వెళ్తున్న తిలక్ వర్మను ఓయ్ అందేరా అంటూ అర్షదీప్ పిలిచాడు. ఆ ఇద్దరు కాసేపు సరదగా మాట్లాడుకున్నారు. కానీ అర్షదీప్ తన పిలుపులో వర్ణవివక్ష చూపినట్లు ట్రోలర్స్ ఆరోపిస్తున్నారు. ఓయ్ నల్లనోడా అంటూ అర్షదీప్ వర్ణవవిక్ష కామెంట్ చేశారని ఇంటర్నెట్‌లో యూజర్లు ఆరోపిస్తున్నారు. అర్షదీప్ వాడిన పదజాలం పట్ల అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి వ్లోగ్స్, రీల్స్‌లో అర్షదీప్ ఎప్పుడూ ఏవో వీడియోలు షేర్ చేస్తూనే ఉంటాడు. అయితే అర్షదీప్, తిలక్ మధ్య జరిగిన సంభాషణపై మాత్రం క్రికెట్ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# 'ప్రశాంతత కోసంజాబ్ వదిలేశా.. ఇప్పుడు రేషన్ షాప్ ముందు నిలబడుతున్నా'.. టెక్కీ పోస్ట్ వైరల్!




టెక్, ఐటీ ఉద్యోగం అంటే జీతం ఎక్కువే ఒత్తిడీ ఎక్కువే అని చెబుతుంటారు. పని ఒత్తిడితో చాలా మంది మానసికంగా ఇబ్బందులు పడుతుంటారు. అదే క్రమంలో ఓ టెక్కీ మానసిక ప్రశాంతత కోసం టాక్సిక్ ఐటీ ఉద్యోగాన్ని వదిలేశానని, ఆ తర్వాత పరిస్థితులు చాలా మారిపోయాని సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. తన సేవింగ్స్ అయిపోయాయని, ఇప్పుడు బ్రతకడం కోసం రేషన్ షాప్ ముందు నిలబడ్డానని రాసుకొచ్చారు. మరి ఆ వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం రండీ.స్థిరమైన శాలరీ లేదా మానసిక ప్రశాంతతలో ఏది కావాలి? అని ప్రస్తుతం భారతీయ ఐటీ రంగంలోని యంగ్ ప్రొఫెషనల్స్ తమను తాము ప్రశ్నించుకుంటున్నారు. లక్షల జీతాల ప్యాకేజీలు, ప్రమోషన్ల వెనుక తాము ఒత్తిడి, నిస్సత్తువ, నిరంతర ఆందోళనను ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ఈ టాక్సిక్ ఐటీ ఉద్యోగ వాతవారణం నుంచి ఓ టెక్ ఎంప్లాయి బయటపడాలనుకున్నారు. మానసిక ప్రశాంతత ఉంటే జీవితం ఎంతో ఆనందంగా ఉంటుందని భావించి ఉద్యోగానికి గుడ్ బై చెప్పేశాడు. కానీ, అతను అనుకున్నట్లుగా జరగలేదు. జీవితం తలకిందులైంది. ఈ క్రమంలో తనకు ఎదురైన అనుభవాన్ని ప్రముఖ సోషల్ మీడియా రెడ్డిట్‌లో పంచుకున్నారు. కార్పొరేట్ ఉద్యోగాన్ని వదిలేయడం కేవలం కొన్ని నెలల్లోనే తమను ఆర్థిక ఇబ్బందుల్లోకి ఎలా నెట్టివేసిందని చేసిన పోస్ట్ ఇప్పుడు వైరల్ అయింది.డెవ్‌ఆప్స్ ఇంజనీర్‌గా పరిచయం చేసుకున్న ఆ రెడ్డిట్ యూజర్ తనకు మూడేళ్ల అనుభవం ఉన్నట్లు చెప్పారు. అయితే మానసికంగా అలసిపోవడం వల్ల 2026 ఫిబ్రవరిలో తన ఐటీ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆ సమయంలో, ఒత్తిడితో కూడిన వాతావరణాన్ని వదిలివేయడం సమతుల్యతను పొంది చివరికి భావించినట్లు తెలిపారు.

# ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్.. ఆ 3 స్కీమ్స్ నిలిపేసిన ఏఎంసీ.. చేసిన వారికి రీఫండ్!

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ ఈక్విటీ ఆల్ఫా, గ్లోబల్ ఇన్నోవేషన్, గ్రేటర్ చైనా ఈక్విటీ స్కీమ్‌లతో సహా మూడు విదేశీ ఫండ్ ఆఫ్ ఫండ్ స్కీమ్‌లకు సంబంధించిన సబ్‌స్క్రిప్షన్‌లను తాత్కాలికంగా నిలిపివేసింది. కొత్తగా జరిగే అన్ని కొత్త లంప్ సమ్, స్విచ్ లావాదేవీలు అనుమతి ంచరు. అయితే ఇప్పటికే ఉన్న ాxూ లు ఆపేస్తారు. వాటిలోని డబ్బు వెంటనే వాపసు చేస్తారు. మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్. ప్రముఖ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ షాకింగ్ ప్రకటన చేసింది. మూడు విదేశీ ఫండ్ ఆఫ్ ఫండ్ స్కీమ్స్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపింది. అందులో యాక్సిస్ గ్లోబల్ ఈక్విటీ ఆల్ఫా ఫండ్ ఆఫ్ ఫండ్, యాక్సిస్ గ్లోబల్ ఇన్నోవేషన్ ఫండ్ ఆఫ్ ఫండ్, యాక్సిస్ గ్రేటర్ చైనా ఈక్విటీ





ఫండ్ ఆఫ్ ఫండ్‌లలో సబ్‌స్క్రిప్షన్స్‌ను నిలిపివేస్తున్నామని, ఈ నిర్ణయం మే 13, 2026 నుంచే అమలులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది.ఈ అసెట్ మేనేజ్మెంట్ ఫండ్ హౌస్ ఒక నోటీసు-కమ్-అనుబంధం ద్వారా ఈ మేరకు వివరాలు వెల్లడించింది. మే 13, 2026న మధ్యాహ్నం 3:00 గంటల తర్వాత స్కీమ్‌లలోకి ఎలాంటి లంప్ సమ్ పెట్టుబడులు, స్విచ్-ఇన్‌లు, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ లావాదేవీలు, క్రమబద్ధమైన లావాదేవీల కొత్త రిజిస్ట్రేషన్‌లు అనుమతించమని, ఇప్పటికే స్వీకరించిన అటువంటి లావాదేవీలన్నీ తిరస్కరిస్తామని తెలిపింది. మే 13, 2026 మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన ట్రాన్సాక్షన్లతో పాటు అప్పటికీ రిజిస్టర్ అయిన అన్ని రకాల సిస్టమాటిక్ ట్రాన్సాక్షన్లు యాక్టివ్‌లోనే ఉంటాయని తెలిపింది. అయితే, అవి ఫ్రీజింగ్ అయి ఉంటాయని, తదుపరి నోటీసు వచ్చే వరకు ప్రాసెస్ కాకుండా నిర్జీవంగా మారిపోతాయని పేర్కొంది.

అలాగే నిర్దేశించిన తేదీ తర్వాత ఏవైనా ాxూ ఇన్‌స్టాల్మెంట్ డిడక్ట్ అయితే వాటిని రీఫండ్ చేస్తామని యాక్సిస్ ఏఎంసీ తెలిపింది. స్కీమ్స్‌కి సంబంధించిన ఎస్ఐడీ, కేఐఎఫ్ టర్మ్స్ అండ్ కండీషన్స్ అన్ని అమలులో ఉంటాయని, ఎలాంటి మార్పులు లేవని తెలిపింది. అంతకు ముందు మే 5, చేస్తున్నామని తెలిపింది.

# ముంబై దెబ్బకు సీన్ రివర్స్.. ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చిన పరిస్థితి ఏంటంటే..

ఐపీఎల్ 2026 లీగ్ దశ ముగింపుకు చేరుకున్నా, ప్లే ఆఫ్స్ బెర్తులపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. 58 మ్యాచులు ముగిసే సమయానికి ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ 16 పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో ఉండి.. ప్లే ఆఫ్స్‌కు అత్యంత చేరువలో ఉన్నాయి. గురువారం ముంబై ఇండియన్స్ చేతిలో పంజాబ్ కింగ్స్ ఓడిపోవడంతో.. పంజాబ్ ప్లే ఆఫ్స్ ఆశలు దెబ్బతినగా, చెన్నై సూపర్ కింగ్స్ (56.3%), రాజస్థాన్ రాయల్స్ (57%) అవకాశాలు మెరుగయ్యాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ తన మిగిలిన రెండు మ్యాచుల్లో గెలిస్తే టాప్-2లో నిలిచే అవకాశం ఉంది.ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతోంది. లీగ్ స్టేజ్‌లో ఇప్పటికే 58 మ్యాచులు ముగిసిపోయాయి. మరో 12 మ్యాచులు మిగిలి ఉన్నాయి. అయితే ఇప్పటికీ ఒక్క జట్టూ కూడా ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకోలేదు. రెండు జట్లు మాత్రం ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి. మిగతా 8 జట్లు టాప్-4లో



నిలిచేందుకు శ్రమిస్తున్నాయి. అయితే గురువారం పంజాబ్ కింగ్స్‌ను ఓడించిన ముంబై ఇండియన్స్.. ప్లే ఆఫ్స్ సమీకరణాలను మార్చేసింది.ఐపీఎల్ 2026లో 58వ మ్యాచ్ తర్వాత ప్లే ఆఫ్స్ అవకాశాలు ఏ జట్టుకు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..

పాయింట్స్ టేబుల్‌లో తొలి రెండు స్థానాల్లో ఉన్న ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్.. దాదాపుగా ప్లే ఆఫ్స్ చేరినట్లే. ఈ జట్ల ఖాతాల్లో చెరో 16 పాయింట్లు ఉన్నాయి. మరోవైపు టాప్-2లో నిలిచేందుకు ఆర్సీబీకి 81.9%, గుజరాత్ టైటాన్స్ 79.1% అవకాశాలు ఉన్నాయి.సన్ రైజర్స్ హైదరాబాద్: ఈ జట్టు ప్లే ఆఫ్స్ చేరేందుకు 79.7% అవకాశం ఉంది. ఇందులోనూ టాప్-2లో నిలిచేందుకు 36% అవ కాశాలు ఉన్నాయి. మిగిలిన రెండు మ్యాచులలో గెలిస్తే సన్ రైజర్స్ టాప్-2లో నిలిచే అవకాశం ఉంది.పంజాబ్ కింగ్స్: ముంబై ఇండయన్స్ చేతిలో ఓటమితో పంజాబ్ అవకాశాలు దెబ్బతిన్నాయి. ఆ జట్టు వరుసగా ఐదు మ్యాచులలో ఓడిపోయింది. పంజాబ్ ప్లే ఆఫ్స్ చేరేందుకు 43.8% అవకాశం ఉంది. టాప్-2లో నిలిచేందుకు 8.3% ఛాన్స్ ఉంది.చెన్నై సూపర్ కింగ్స్: పంజాబ్ చేతిలో ముంబై ఓడమితో సీఎస్కే అవకాశాలు గణనీయంగా పెరిగిపోయాయి. ఆ జట్టు టాప్-4లో నిలిచేందుకు 56.3% అవకాశం ఉంది. టాప్-2లో నిలిచేందుకు 22.2% ఛాన్స్ ఉంది.

రాజస్థాన్ రాయల్స్: టాప్-4లో నిలిచేందుకు రాజస్థాన్ రాయల్స్‌కు 57% అవకాశం ఉంది. పాయింట్స్ టేబుల్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచేందుకు ఉంది.


# పంజాబ్‌కు షాకిచ్చిన ముంబై.. రికీ పాటింగ్‌తో ప్రీతి జింతా సుదీర్ఘ చర్చ

ధర్మశాల: ఐపీఎల్‌లో భాగంగా గురువారం ధర్మశాలలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. అనూహ్య రీతిలో పంజాబ్ కింగ్స్ జట్టు ఓటమి పాలైంది. ముంబై బ్యాటర్ తిలక్ వర్మ స్టన్నింగ్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతీ జింతా(ాతీవఖ్ఎ ాఅత్ఖు) నిర్సుత్సాహాని లోనయ్యారు. ఆమె కొంత ఆందోళనలో ఉన్నట్లు కనపించారు. పంజాబ్ జట్టు హెడ్ కోచ్ రికీ పాంటింగ్‌తో మైదానంలో చాలా సేపు చర్చించారు. ఇద్దరూ మాట్లాడుకుంటున్న సందర్భం కెమెరాకు చిక్కింది.వాస్తవానికి ఫస్ట్ హాఫ్ సీజన్‌లో పంజాబ్ దూకుడుగా ఆడింది. ప్లే ఆఫ్స్ ఆశలు ఉండేవి. కానీ వరుసగా అయిదో మ్యాచ్ ఓడిపోవడంతో శ్రేయాస్ అయ్యర్ జట్టుకు ఇప్పుడు ప్లే ఆఫ్స్ అవకాశం కష్టంగా మారింది. ప్రస్తుతం పంజాబ్ జట్టు 12



మ్యాచుల్లో 13 పాయింట్లు సాధించింది. అయితే ప్లే ఆఫ్స్ రేసు కోసం చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు కూడా దూసుకొస్తున్నాయి. ముంబైతో మ్యాచ్ తర్వాత డగౌట్ ఏరియాలో పాంటింగ్‌తో ప్రీతీ జింతా ముచ్చటపెట్టారు.మ్యాచ్ జరుగుతున్న సమయంలో పాంటింగ్ కూడా బౌండరీ లైన్ వద్దే నిలుచుని పంజాబ్ ఆటగాళ్లను ప్రోత్సహించాడు. కానీ 200 పరుగుల స్కోరును డిఫెండ్ చేసుకోలేకపోయింది. సూర కుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా లాంటి ప్లేయర్లు లేకున్నా.. ముంబై జట్టు విజయాన్ని నమోదు చేసింది. తిలక్ వర్మ తన పవర్ గేమ్‌తో ఆకట్టుకున్నాడు. 33 బంతుల్లో అతను 75 రన్స్ చేశాడు. దాంట్లో ఆరు సిక్సర్లు, ఆరు బౌండరీలు ఉన్నాయి.

# 'లక్నో' గండం.. పంత్ టీమ్ చేతిలో ఐపీఎల్ ప్లే ఆఫ్స్ జట్ల జాతకాలు..!



ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమిం చినప్పటికీ, టోర్నీలో అత్యంత కీలకమైన జట్టుగా మారింది. ఆ జట్టు ఆడబోయే తదుపరి మూడు మ్యాచులు (సీఎస్కే, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్‌తో) ప్లే ఆఫ్స్ సమీకరణాలను పూర్తిగా మార్చేయనున్నాయి. ఎలాంటి ఒత్తిడి లేకుండా బరిలోకి దిగనున్న రిషభ్ పంత్ సేన, గెలవాల్సిన ఒత్తిడిలో ఉన్న ప్రత్యర్థి జట్ల ఆశలపై నీళ్లు చల్లగలదు. ముఖ్యంగా శుక్రవారం లక్నోతో జరిగే మ్యాచ్ సీఎస్కేకు ప్రతిష్టాత్మకం. ఈ మ్యాచులో గెలిస్తేనే సీఎస్కే ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగుపడతాయి.ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే ఆ జట్టు ఇంకా మూడు మ్యాచులు ఆడాల్సింది. ప్లే ఆఫ్స్ చేరే అవకాశం లేకపోవడంతో లక్నో మ్యాచులపై పెద్దగా ఆసక్తి ఉండదని అంతా భావిస్తారు. కానీ ఐపీఎల్ 2026లో మాత్రం అలా జరగడం లేదు. ఇప్పటివరకు ఈ సీజన్‌లో 58 మ్యాచులు పూర్తయ్యాయి. ఒక్క ప్లే ఆఫ్ బెర్తు కూడా ఇంకా ఖరారు కాలేదు.ఆర్సీబీ, గుజరాత్ ప్లే ఆఫ్స్‌కు చేరువయ్యాయి. సన్ రైజర్స్ కూడా మెరుగైన అవకాశాలు కలిగి ఉంది. ఇక మిగిలిన ఒక్క ప్లేసు కోసం చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య పోటీ నెలకొంది. సరిగ్గా ఇవే జట్లతో లక్నో సూపర్ జెయింట్స్‌కు ఇప్పుడు మ్యాచులు ఉన్నాయి.శుక్రవారం లక్నో సూపర్ జెయింట్స్ జట్టు.. చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచులో ఓడిపోయినా ఆ జట్టుకు పెద్దగా పోయేది ఏమీ లేదు. కానీ సీఎస్కే కథ వేరు. ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈ మ్యాచులో గెలవడం ముఖ్యం. లక్నో సూపర్ జెయింట్స్ మే 19న రాజస్థాన్ రాయల్స్‌తో, మే 23న పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ రెండు జట్లది కూడా సీఎస్కే పరిస్థితే. నిర్ణయించనుంది.

# చెన్నై గూటికి కుల్దీప్.. ఆర్సీబీ స్క్వాడ్‌లో ఇంగ్లండ్ పేసర్..!


పంతొమ్మిదో సీజన్ ప్లే ఆఫ్స్ పోటీ ఆసక్తికరంగా మారిన వేళ కొత్త వాళ్లతో స్క్వాడ్‌ను పటిష్టం చేసుకుంటున్నాయి ఫ్రాంచైజీలు. గాయంతో టోర్నీకి దూరమైన వారి స్థానాన్ని భర్తీ చేస్తున్నాయి. తాజాగా ఓవర్టన్ ప్లేస్‌లో దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ డియాన్ ఫొరెస్టర్‌ను తీసుకున్న చెన్నై.. పేసర్ ఖలీల్ అహ్మద్ స్థానంలో కుల్దీప్ యాదవ్ ఒప్పందం కుదుర్చుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ సైతం తమ స్క్వాడ్‌లోకి ఇంగ్లండ్ పేసర్ రిచర్డ్ గ్లీసన్‌లీగ్ దశ ఆఖర్లో పుంజుకొని ప్లే ఆఫ్స్‌కు గట్టి పోటీదారుగా మారిన చెన్నై సూపర్ కింగ్స్ స్క్వాడ్‌లోకి కొత్త పేసర్‌ను తీసుకుంది. సీజన్ ఆరంభం మ్యాచ్‌ల్లోనే గాయపడిన సీనియర్ పేసర్ ఖలీల్ అహ్మద్ స్థానంలో కుల్దీప్ యాదవ్‌ను తీసుకుంది సీఎస్కే. రూ.30 లక్షలకు కుల్దీప్‌తో ఒప్పందం కుదిరినట్టు ఎక్స్ వేదికగా వెల్లడించింది.గతంలో రాజస్థాన్ రాయల్స్‌కు ఆడిన కుల్దీప్ ఇప్పుడు పసుపు జెర్సీతో చెలరేగాలని ఉవ్విళ్లూరుతున్నాడు. పేసర్ జేమీ ఓవర్టన్ స్థానంలో ఈ ఏడాదే



అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన దక్షిణాఫ్రికా కుర్రాడు డియాన్ ఫొరెస్టర్ స్వాడ్‌లోకి చేర్చుకున్న విషయం తెలిసిందే.ఆరు టీ20ల అనుభవమేడిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో దుమ్మురేపుతున్న ఆర్సీబీ సైతం స్క్వాడ్‌లోకి కొత్త పేసర్‌ను తీసుకుంది. ఫిట్‌నెస్ టెస్టులో విఫలమైన శ్రీలంక స్పీడ్‌స్టర్ నువాన్ తుషార స్థానంలో రిచర్డ్ గ్లీసన్ (ఇంగ్లండ్)ను ఎంపిక చేసింది. ఈ పొడగరి పేసర్‌కు బెంగళూరు యాజమాన్యం రూ.1.6 కోట్లు చెల్లించనుంది.2022లో అరంగేట్రం చేసిన గ్లీసన్‌కు అంత ర్జాతీయంగా ఆరు టీ20ల అనుభవమే ఉంది. కానీ, ఫ్రాంచైజీ క్రికెట్‌లో మనోడు 145 మ్యా పడగొట్టాడు.

# పాకిస్థాన్‌కు బిగ్ షాక్.. డబ్ల్యూటీసీలో ఏకంగా 8 పాయింట్లు కోత..!

బంగ్లాదేశ్ పర్యటనలో దారుణ ఓటమిని మరిచిపోకముందే పాకిస్థాన్ మరో ఎదురుదెబ్బ తగిలింది. ఢాకా టెస్టులో స్లో ఓవర్ రేటు పాక్ భారీ మూల్యం చెల్లించుకుంది. మ్యాచ్ ఫీజులో కోతతో పాటు ఆ జట్టు ర్యాంకింగ్‌లోనూ దిగజారింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో కీలకమైన పాయింట్లు కోల్పోయింది. ఒకటి రెండు కాదు ఏకంగా 8 పాయింట్లు కోతకు గురైంది షాన్ మసూద్ బృందం.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో పాకిస్థాన్‌కు ఊహించని షాక్. బంగ్లాదేశ్ చేతిలో 104 పరుగుల తేడాతో తొలి టెస్టులో ఓటమి పాక్ ర్యాంకింగ్స్‌ను దెబ్బతీసింది. ఆ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేటు కారణంగా మ్యాచ్ ఫీజులో 40 శాతం కోల్పోయింది. నిర్ణీత సమయానికి ఎనిమిది ఓవర్లు వెనుకంజలో ఉండడంతో జరిమానా కింద డబ్ల్యూటీసీలో 8 పాయింట్ల కోత పడింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. న్యూజిలాండ్ రెండులో ఉంది. దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్థాన్ వరసగా మూడు, నాలుగు, ఐదు



స్థానాల్లో నిలిచాయి.నహీద్ విజృం భణతో.. ఢాకా వేదికగా జరిగిన తొలి టెస్టులో పాకిస్థాన్ బ్యాటర్లను వణకిస్తూ బంగ్లాదేశ్ భారీ విజయాన్నందుకుంది. దమ్ముంటే మా ముందు 70 ఓవర్లలో 260పైగా లక్ష్యాన్ని నిర్దేశించండి అని సవాల్ విసిరిన సల్మాన్ అఘా తల పొగరను అణచివేస్తూ సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లింది. మొదటి ఇన్నింగ్స్‌లో కాస్తో కూస్తో పోరాడిన పాక్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కుప్పకూలింది. నహిద్ రాణా(5-40) బంతితో చెలరేగిన వేళ బంగ్లా 104 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా స్వదేశంలో పాక్‌పై బంగ్లాదేశ్ మొదటి సృష్టించింది.

# ‘ఎంజీఆర్’లా పాలించాలి.. సీఎం జోసెఫ్ విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడిన చిరంజీవి

తమిళనాడు నూతన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌ను మెగాస్టార్ చిరంజీవి ఫోన్ ద్వారా అభినందించారు. దివంగత నేత ఎంజీఆర్ తరహాలోనే విజయ్ కూడా ప్రజాదరణ పొందిన పాలన అందించాలని చిరు ఆకాంక్షించారు. దీనికి స్పందనగా విజయ్ కృతజ్ఞతలు తెలుపుతూ, చిరంజీవి తాజా చిత్రం ‘మెగా 158’కు శుభాకాంక్షలు తెలిపారు. ఇద్దరు అగ్ర కథానాయకుల మధ్య జరిగిన ఈ ఆత్మీయ సంభాషణ ఇప్పుడు దక్షిణాది రాజకీయ, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ‘ఎంజీఆర్’లా పాలించాలి.. సీఎం జోసెఫ్ విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడిన చిరంజీవిత మిళ నాడు ముఖ్య మంత్రిగా కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ పదవీ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచే సంచలన నిర్ణయాలతో అందరి దృష్టిని ఆకర్షి స్తున్నారు. సినీ రంగం నుంచి సీఎం స్థాయికి ఎదిగిన విజయ్ కు సినీ ప్రముఖులందరూ శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా



విజయ్ ను మెగాస్టార్ చిరంజీవి అభినందించారు. ఇటీవలే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌తో చిరంజీవి ఫోన్‌లో మాట్లాడారు. ఆయనకు అభినందనలు తెలిపారు. దివంగత నేత ఎంజీఆర్ తమిళ ప్రజల హృదయాల్లో ఎలాగైతే నిలిచిపోయారో, అలాగే విజయ్ కూడా ప్రజాకేంద్రీకృత పాలనతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆకాంక్షించారు. దానికి విజయ్ కూడా అంతే ఆప్యాయంగా స్పందిస్తూ, చిరంజీవికి ధన్యవాదాలు తెలిపారు.

‘జన నాయగన్’ నిర్మాత కేవీఎన్ ప్రొడక్షన్స్ లో చిరు చేయబోయే ‘మెగా 158’ సినిమాకి విజయ్ తన బెస్ట్ విషెస్ తెలియజేశారు. అలానే ఇటీవల చిరంజీవి నటించిన ‘మన శంకర వర ప్రసాద్ గారు’ సినిమా చూశానని, ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, కామెడీని ఎంతగానో ఆనందించానని దళపతి చెప్పినట్లుగా వార్తలు వస్తున్నాయి.

ముఖ్యమంత్రి విజయ్, మెగాస్టార్ చిరంజీవిల మధ్య జరిగిన ఆత్మీయ ఫోన్ సంభాషణ ఇప్పుడు దక్షిణాది సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వీరిద్దరి సంభాషణ తమిళ, తెలుగు చిత్ర పరిశ్రమల మధ్య పాతుకుపోయిన స్నేహాన్ని, పరస్పర అభిమానాన్ని చాటుతోందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# ‘జైలర్ 2’ షూటింగ్‌లో విషాదం.. కరెంట్ షాక్‌తో యువకుడు మృతి!

సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన జైలర్ చిత్రం 2023లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 600 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రికార్డులు క్రియేట్ చేసింది. మొదటి భాగం ఘన విజయం సాధించడంతో ఇప్పుడు జైలర్ 2ను మరింత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ సీక్వెల్‌లో రజినీకాంత్‌తో పాటు ఎస్‌జే సూర్య, విద్యా బాలన్, మిథున్ చక్రవర్తి వంటి ప్రముఖులు నటిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది.

అయితే తాజాగా ‘జైలర్ 2’ షూటింగ్ స్పాట్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. చెన్నై ఈస్ట్ కోస్ట్ రోడ్‌లోని పనయూర్ ఆదిత్యరామ్ ఫిల్మ్ సిటీలో ప్యాచ్‌వర్క్ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఇంటి సెట్‌లో ఫ్యాన్లు బిగించే పనిలో ఉన్న



సమయంలో అనూహ్యంగా కరెంట్ షాక్ తగలడంతో సేలం జిల్లాకు చెందిన కార్తికేయన్ (28) అనే యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో షూటింగ్ స్పాట్‌లో ఒక్కసారిగా విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న కానత్తూర్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో కరెంట్ లీకేజీ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. షూటింగ్ ప్రదేశంలో తగిన భద్రతా చర్యలు తీసుకున్నారా లేదా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ‘జైలర్ 2’ చిత్రీకరణ చెన్నై, గోవా, కేరళ ప్రాంతాల్లో పూర్తయినట్లు తెలుస్తోంది. కొన్ని అదనపు సన్నివేశాల కోసం గత రెండు వారాలుగా ఈ ఫిల్మ్ సిటీలో పనులు కొనసాగుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడం కలచివేస్తోంది. ఇటీవలి కాలంలో తమిళ సినీ పరిశ్రమలో షూటింగ్ సమయంలో ప్రమాదాలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గతంలో దర్శకుడు పా రంజిత్ తెరకెక్కించిన వెట్టువం షూటింగ్‌లో స్టంట్ మాస్టర్ మోహన్‌రాజ్ మరణించగా, కార్తీ నటిస్తున్న సర్దార్ 2 షూటింగ్‌లో కూడా ఓ స్టంట్ ఆర్టిస్ట్ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయాడు. ఈ వరుస ఘటనల నేపథ్యంలో షూటింగ్ స్పాట్‌లలో కార్మికులు, టెక్నీషియన్స్ భద్రతపై మరింత కఠినమైన నిబంధనలు అమలు చేయాలని సినీ వర్గాలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# సీఎం అయినా ‘దళపతి’గానే.. ‘జననాయగన్’లో విజయ్ టైటిల్‌పై క్లారిటీ!

తమిళ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన స్టార్ హీరో విజయ్ ఇప్పుడు తమిళనాడు ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టి కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ఆయన స్థాపించిన ,ఎఖ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించడంతో దక్షిణాది రాజకీయాల్లో భారీ చర్చకు దారి తీసింది. ఇదే సమయంలో విజయ్ చివరి సినిమాగా తెరకెక్కుతున్న జననాయగన్ పై అభి మానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. మొదట ఈ చిత్రాన్ని జనవరిలో విడుదల చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, సెన్సార్ సంబంధిత సమ స్యల కారణంగా రిలీజ్ వాయిదా పడింది. ప్రస్తు తం ఈ అడ్డంకులను స్వయంగా విజయ్ పరిష్క రిస్తున్నారని, త్వరలోనే సినిమా విడుదలకు సంబం ధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని సమాచారం. వీశీజఅవం

ఇక విజయ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత, సినిమాలో ఆయన పేరుకు ముందు ఉండే ‘దళపతి’ బిరుదును తొలగించి ‘ముఖ్యమంత్రి విజయ్’గా చూపించబోతున్నారనే ప్రచారం



సోషల్ మీడియాలో వైరల్ అయింది. ముఖ్య ంగా ఇంట్రడక్షన్ సీన్స్‌లో మార్పులు చేస్తు న్నారన్న వార్తలు అభిమానుల్లో చర్చనీ యాం శమయ్యాయి. అయితే చిత్ర వర్గాలు ఈ వార్తలను పూర్తిగా ఖండించాయి. ఎన్నికల ఫలితాల తర్వాత కూడా సినిమాలో ఎలాంటి మార్పులు చేయలేదని, విజయ్ పేరుకు ముందు ఎప్పటిలాగే ‘దళపతి’ టైటిల్‌నే కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశాయి. దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం సోషల్ మెసేజ్‌తో కూడిన యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో పూజా హెగ్డే, మమిత బైజు హీరోయిన్లుగా కనిపించనున్నాడు.

# ‘వీరభద్రుడు’ మూవీ రివ్యూ.. సూర్య కొత్త సినిమా ఎలా ఉందంటే

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో, ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘వీరభద్రుడు’ (తమిళంలో ‘కరుప్పు’). అనేక ఆర్థికపరమైన వివాదాలు, హైడ్రామా నడుమ మే 14న విడుదల కావాల్సిన ఈ సినిమా ఒక రోజు ఆలస్యంగా, మే 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ భాషల్లో థియేటర్లలోకి వచ్చింది. ఒక వైపు దైవత్వం, మరోవైపు న్యాయవ్యవస్థలోని లోపాల చుట్టూ తిరిగే ఒక భిన్నమైన కమర్షియల్ కథాంశంతో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించిందో రివ్యూలో చూద్దాం. వీశీజఅవం

కథనాంపల్లి కోర్టులో బేబీ కృష్ణ (ఆర్జే బాలాజీ) అనే లాయర్ సామ్రాజ్యం నడుస్తుంటుంది. లాయర్లనే కాకుండా అక్కడి జడ్జి (నట్టి సుబ్రమ ణియన్)ని సైతం తన గుప్పెట్లో పెట్టుకుని, డబ్బు బలంతో తనకు అనుకూలంగా తీర్పులు ఇప్పించుకుంటూ ఉంటాడు. ఇదిలా ఉండగా.. తమిళనాడు నుంచి మునిస్వామి నాయుడు (ఇంద్రాన్స్) తన కుమార్తె మీను (అనఘా మాయా రవి) లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ఆపరేషన్ కోసం తెచ్చుకున్న 60 సవర్ల బంగారం నాం పల్లి జంక్షన్‌లో దొంగతనానికి గురవుతుంది.



పోలీసులు అందులో 45 సవర్లు రికవరీ చేసినప్పటికీ, ఆ బంగారాన్ని కోర్టు నుంచి ఇప్పిస్తానని చెప్పి బేబీ కృష్ణ ఆ పేద కుటుంబాన్ని చుట్టూ తిప్పుకుంటూ డబ్బులు గుంజేస్తుంటాడు. బేబీ కృష్ణ మోసాలకు విసిగిపోయిన మునిస్వామి, కోర్టు ఆవరణలోని క్షేత్ర పాలకుడైన వీరభద్రుడిని వేడుకుంటాడు. ఆ క్షణంలోనే లాయర్ రూపంలో క్షేత్ర పాలకుడు వీరభద్రుడు (సూర్య) రంగప్రవేశం చేస్తాడు. ఈ క్రమంలో బేబీ కృష్ణ.. వీరభద్రుడికి ఒక సవాల్ విసురుతాడు. భగవంతుడిగా తన శక్తులను ఏమాత్రం ఉపయోగించకుండా కేవలం ఒక సాధారణ లాయర్‌గా ఈ కేసులో గెలిచి చూపించాలని సవాల్ చేస్తాడు. మరి ఈ లీగల్ బ్యాటిల్‌లో వీరభద్రుడు ఏం చేశాడు? మీను జీవితం ఎలాంటి మలుపు తిరిగింది? ఈ కథలోకి ప్రీతి (త్రిష) పాత్ర ఎలా ప్రవేశించింది? చివరికి న్యాయం ఎలా గెలిచింది? అనేదే మిగతా సినిమా. విశ్లేష ణద ర్శకుడు ఆర్జే బాలాజీ కమర్షియల్ అంశాలతో పాటు సాధారణ ప్రేక్షకుడికి కనెక్ట్ అయ్యే ఒక బలమైన కథను ఎంచుకోవడంలో సఫలవ ంయ్యారు. అయితే, స్క్రీన్‌ప్లే పరంగా ఆయన చేసిన కొన్ని తప్పులు సినిమాకు మైనస్‌గా మారాయి. సూర్య లాంటి స్టార్ హీరోను సవాల్ చేసే విలన్ పాత్రలో ఆర్జే బాలాజీ స్వయంగా నటించారు. కానీ, నటుడిగా తన పాత్రకు ఎక్కువ ఎలివేషన్లు ఇచ్చుకోవడం, సినిమా ప్రారంభమైన 40 నిమిషాల వరకు హీరో ఎంట్రీ లేకపోవడం సూర్య అభిమానులను కాస్త నిరాశపరుస్తుంది. న్యాయవ్యవస్థపై వేసిన సెటైర్లు అంతగా పేలకపోయినప్పటికీ, సూర్య ఎంట్రీ ఇచ్చిన తర్వాత సినిమా వేగం పుంజుకుంటుంది. సూర్యను క్షేత్ర పాలకుడిగా, దేవుడిగా చూపించిన విధానం థియేటర్లలో ప్రేక్షకులకు, అభిమానులకు గూస్ బంప్స్ తెప్పిస్తుంది. సాంకేతికంగాసాయి అభ్యంకర్ నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలం. వీరభద్రుడు స్క్రీన్‌పై అద్భుతంగా ఉంది.


# ‘మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్’ రివ్యూ.. యువ హీరో త్రిగుణ్ హిట్ కొట్టాడా?

తెలుగు చిత్రసీమలో ఈ మధ్యకాలంలో వైవిధ్యమైన కథాంశాలతో సినిమాలు వస్తున్నాయి. ఇదే బాటలో సరికొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రమే ‘మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్’. మధుదీప్ చెలికాని దర్శకత్వంలో యువ హీరో త్రిగుణ్ నటించిన ఈ సినిమాపై, ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ మరియు పాటలు మంచి అంచనాలను క్రియేట్ చేశాయి. మరి ఈ చిత్రం ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించిందో రివ్యూలో చూద్దాం. కథ:అరవింద్ (త్రిగుణ్) అమెరికాలో లగ్జరీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలేసి స్వదేశానికి తిరిగి వస్తాడు. ఇక్కడే ఉండి సమాజానికి ఉపయో గపడే ఏదైనా సొంతంగా చేయాల నుకుం టాడు. ప్రస్తుతం రసాయన ఎరువుల వాడకం వల్ల భూములు నిస్సారమవ్వడమే కాకుండా, ఆ పంటలను తినడం వల్ల మనుషుల ఆయు ష్షు, ఆరోగ్యం క్షీణిస్తున్న విషయాన్ని అరవింద్ గమనిస్తాడు. దీనికి పరిష్కారంగా ఆర్గానిక్ (సేంద్రీయ) వ్యవసాయం వైపు అడుగులు వేస్తాడు. వ్యవసాయంలో సరికొత్త సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడమే కాకుండా, రైతులు తమ పంటలకు సరైన ఆదాయం పొందేలా



‘మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్’ అనే ప్రత్యేకమైన యాప్‌ను రూపొందిస్తాడు. ఈ ప్రయాణంలో అతను మహి (పాయల్ రాధాకృష్ణ) అనే అమ్మాయితో ప్రేమలో పడతాడు. అయితే, అరవింద్ ఉద్యోగం చేయడం లేదనే కాం ణంతో మహి అతని ప్రేమను నిరాకరిస్తుంది. మరి ఆ తర్వాత అరవింద్ టెక్నాలజీ సాయ ంతో రైతుల తలరాతను ఎలా మార్చాడు? మహి మనసు గెలుచుకున్నాడా? చివరకు అత ను అనుకున్న లక్ష్యాన్ని ఎలా సాధించాడు? అనేదే ఈ సినిమా కథ. వీశీజ అవంవిశ్లేషణదర్శకుడు మధుదీప్ చెలికాని కేవలం టైటిల్‌తోనే కాకుండా కథతోనూ మం చి ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. ‘మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్’ అనగానే ఇది సాఫ్ట్‌వేర్ ఉద్యో గుల గురించిన కథ అనుకుంటారు. కానీ, హీరో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి, వ్యవసా యాన్ని ‘వర్క్ ఫ్రమ్ హోమ్’ లాగా ఎలా మా ర్చాడనే పాయింట్‌ను అద్భుతంగా చూపి ంచారు. మారుతున్న జీవనశైలి కారణంగా నేటి తరం 40 ఏళ్ల లోపే బీపీ, షుగర్, గుం డెజబ్బుల బారిన పడుతున్నారు. మన పూర్వీకులు చిరుధాన్యాలు (మిల్లెట్స్), సంప్రదాయ ఆహారం తిని ఎంత ఆరోగ్యంగా ఉండేవారో సినిమాలో చక్కగా గుర్తుచేశారు. తక్కువ పెట్టుబడితో, ఆధునిక సాంకేతికతను వాడుకుంటూ ఎక్కువ దిగుబడి ఎలా సాధించవచ్చో కథలో చూపించిన విధానం బాగుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన ‘మహర్షి’ సినిమా తరహాలోనే, ఈ చిత్రం కూడా రైతుల సమస్యలను, ఆర్గానిక్ ఫార్మింగ్ ఆవశ్యకతను ఆలోచింపజేసేలా తెరకెక్కించారు. భూములు నిస్సారమై ప్లాట్లుగా మారుతున్న ప్రస్తుత పరిస్థితులను ఇందులో చక్కగా ప్రస్తావించారు. నటీనటుల ప్రతిబ హీరోగా అరవింద్ పాత్రలో త్రిగుణ్ అద్భుతమైన నటనను కనబరిచాడు. కొన్ని కోణాల్లో అతని లుక్స్ మరియు ఎనర్జీ హీరో రామ్ పోతినేనిని గుర్తుకు తెస్తాయి. ఎమోషనల్ సీన్స్‌లో త్రిగుణ్ మెచ్యూర్డ్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. హీరోయిన్‌గా పాయల్ స్క్రీన్ లీడ్‌గా అందంగా కనిపించడమే కాకుండా తన పాత్ర పరిధి మేరకు చక్కగా నటించింది. హీరో తండ్రి పాత్రలో నటించిన అవినాష్ కురువిల్లా, హీరోను ఆర్గానిక్ వ్యవసాయం నటనతో మెప్పించారు.

# రవితేజ ‘ఇరుముడి’లో అయ్యప్ప క్రేజీ సాంగ్.. థియేటర్లలో పూనకాలు గ్యారెంటీ!



మాస్ మహారాజా రవితేజ హీరోగా, శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భక్తి నేపథ్య చిత్రం ‘ఇరుముడి’ నుంచి ఒక అదిరిపోయే క్రేజీ అప్‌డేట్ వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ అయ్యప్ప పడిపూజలు, భజనలు జరిగినా ఖచ్చితంగా వినిపించే అత్యంత ప్రజాదరణ పొందిన ప్రైవేట్ భక్తి గీతం ‘మల్లెపూల పల్లకి’ (విల్లాలి వీరుడు.. వీర మణికంఠుడు.. ఎక్కినాడు బంగారు పల్లకి) పాటను ఈ సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారు. ఈ వార్తను చిత్ర సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ అధికారికంగా సోషల్ మీడియా వేదికగా ఖరారు చేశారు. అయ్యప్ప భక్తులకు ఎంతగానో ఇష్టమైన ‘మల్లెపూల పల్లకి’ భజన పాటను సినిమాలో పెట్టాలని అభిమానుల నుండి, భక్తుల నుండి భారీగా డిమాండ్ వచ్చింది. దీంతో చిత్ర యూనిట్ స్పందించి, ఈ ఐకానిక్ సాంగ్‌ను రీమిక్స్ రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమైంది.

# అక్షయ్ కుమార్ ‘వెల్‌కమ్ టు ది జంగిల్’ టీజర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ కామిక్ ఎంటర్‌టైనర్ ‘వెల్‌కమ్ టు ది జంగిల్’ అఫీషియల్ టీజర్ నేడు విడుదలైంది. ప్రముఖ ‘వెల్‌కమ్’ ఫ్రాంచైజీలో వస్తున్న ఈ మూడో భాగంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉండగా, తాజాగా విడుదలైన టీజర్ ఆ అంచనాలను మరింత పెంచేసింది. దట్టమైన అడవి నేపథ్యంలో సాగే యాక్షన్, అంతులేని కామెడీ, మరియు భారీ విజువల్స్ ఈ టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. బాలీవుడ్ ‘ఖిలాడీ’ అక్షయ్ కుమార్ తన పాత వింటేజ్ కామెడీ టైమింగ్‌తో అలరించడానికి సిద్ధమయ్యారని ఈ టీజర్ చూస్తే స్పష్టమవుతోంది. ఈ సినిమా ప్రత్యేకత ఏమిటంటే, బాలీవుడ్‌కు చెందిన దాదాపు 30 మందికి పైగా పాపులర్ నటీనటులు ఇందులో ఒకే ఫ్రేమ్‌లో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ముఖ్య పాత్రల్లో అక్షయ్ కుమార్‌తో పాటు సునీల్ శెట్టి, పరేష్ రావల్, అర్షద్ వార్సి, జాకీ ష్రాఫ్, రవీనా టాండన్, లారా దత్తా, జాక్వలిన్





ఫెర్నాండెజ్, దిశా పటాని, జానీ లీవర్, రాజ్‌పాల్ యాదవ్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్ తదితరులు నటిస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అక్షయ్ కుమార్ -- రవీనా టాండన్ క్రేజీ కాంబినేషన్ ఈ సినిమాతో తిరిగి రావడం విశేషం.

భారీ బడ్జెట్ మరియు హై-లెవెల్ వీఎఫ్ఎక్స్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రానికి అహ్మద్ ఖాన్ దర్శకత్వం వహించగా, ఫిరోజ్ ఎ. నడియాద్వాలా నిర్మించారు. పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ క్రేజీ మల్టీస్టారర్ మూవీ 2026, జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో పూరి జగన్నాథ్ ‘స్లమ్‌డాగ్’.. త్వరలోనే థియేటర్లలోకి!

డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో రాబోతున్న పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘స్లమ్‌డాగ్ -- 33 టెంపుల్ రోడ్’ ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ప్రస్తుతం ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ మరియు రీ-రికార్డింగ్ పనులు అత్యంత శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలోకి రావడానికి సిద్ధమవుతోందని చిత్ర యూనిట్ తెలిపింది పూరి జగన్నాథ్ మార్క్ మేకింగ్‌కు తోడు రమీ అద్భుతమైన సంగీతం



తోడవడంతో ఈ కాంబో థియేటర్లలో ఒక ఎక్స్‌ప్లోజివ్ విజువల్ ట్రీట్ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ భారీ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ మరియు జె.బి. మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, జె.బి. నారాయణరావు కొండ్రోళ్ల సంయుక్తంగా నిర్మిస్తుండగా, ఛార్మి కౌర్ సమర్పకురాలిగా వ్యవహ రిస్తు న్నారు. విజయ్ సేతుపతి సరసన సంయుక్త నటిస్తుండగా.. టబు, దునియా విజయ్, బ్రహ్మాజీ, వి.టి.వి. గణేష్, విష్ణు రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. విజయ్ సేతుపతిని పూరి జగన్నాథ్ తనదైన స్టైల్లో ఏ రేంజ్ ఊరమాస్ లుక్‌లో చూపించబోతున్నారో అని ఫ్యాన్స్ మరియు సినీ ప్రియులు ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567